News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :217 | ఖమ్మం | బుధవారం సెప్టెంబర్ 17, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## విద్యుత్ శాఖ ఏడీఈ ఇంట్లో 2 కోట్ల నోట్ల కట్టలు..

**హైదరాబాద్ మణికొండలో అవినీతి అనకొండ !**



- హైదరాబాద్ ఏడీఈ అక్రమాస్తులు.. విస్తుపోయిన ఏసీబీ అధికారులు
- విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ నివాసంలో ఏసీబీ సోదాలు
- రూ. 2.18 కోట్ల నగదు స్వాధీనం, అధికారుల అదుపులో ఏడీఈ
- హైదరాబాద్‌లో జీ౦5 భవనం, ఖరీదైన ప్లాట్లు గుర్తింపు
- ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి విచారణ

తెలంగాణలో మరో అవినీతి అధికారి భాగోతం వెలుగులోకి వచ్చింది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలతో టీజీఎస్పీడీసీఎల్ అధికారి ఇంట్లో సోదాలు నిర్వహించగా భారీగా అక్రమాస్తులు బయటపడ్డాయి. ఏకంగా రూ. 2 కోట్లకు పైగా నగదును చూసి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులే ఆశ్చర్యపోయారు. హైదరాబాద్‌లోని ఇబ్రహీంబాగ్ డివిజన్‌లో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఏడీఈ)గా పనిచేస్తున్న అంబేద్కర్ అక్రమ మార్గాల్లో భారీగా ఆస్తులు సంపాదించారని ఏసీబీకి సమాచారం అందింది. దీంతో మంగళవారం ఉదయం ఆయనతో పాటు ఆయన బంధువులకు చెందిన మొత్తం 11 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు

వివరాలు 2లో..



# రాజధాని కీలక ప్రాంతాల్లో భూగర్భ విద్యుత్ కేబుల్

**డిసెంబరు నాటికి ప్రణాళిక.. రెండున్నరేళ్లలో నిర్మాణం పూర్తి చేయాలి**

**విద్యుత్‌పై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు**

వచ్చే రెండున్నరేళ్లలోగా గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని కీలక(కోర్ అర్బన్) ప్రాంతాల్లో భూగర్భ విద్యుత్ కేబుల్(లైన్ల) నిర్మాణం పూర్తిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన విద్యుత్‌శాఖ పనితీరుపై సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు విద్యుత్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భూగర్భ విద్యుత్ లైన్ల విధానంపై పలు ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ "బెంగళూరుతోపాటు ఇతర రాష్ట్రాల్లో భూగర్భ విద్యుత్ లైన్ల నిర్మాణంపై అధ్యయనం చేయాలి. హైదరాబాద్‌లో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన పూర్తిస్థాయి ప్రణాళికలు డిసెంబరులోగా రూపొందించాలి. విద్యుత్‌తోపాటు ఇతర కేబుల్స్ కోసం వినియోగించుకునేలా భూగర్భ లైన్ల వ్యవస్థను నిర్మించాలి. ముందుగా నగరంలోని కీలక ప్రాంతాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ల సామర్థ్యాన్ని పెంచి ఓవర్ లోడ్ సమస్య తలెత్తకుండా చూడాలి. సబ్‌స్టేషన్ సామర్థ్యానికి మించి ఒక్క కనెక్షన్ కూడా ఎక్కువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నగరంలో ఎక్కడెక్కడ కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ల అవసరం ఉందో ముందే గుర్తించాలి. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో అధునాతన సాంకేతికతను ఉపయోగించాలి.

**కొత్త డిస్కం ఏర్పాటుకు ప్రణాళిక..**

రాష్ట్రంలో కొత్త డిస్కం ఏర్పాటుకు పూర్తిస్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలి. ప్రస్తుతం ఉన్న రెండు డిస్కంలను మూడుగా పునర్విభజన చేయాలి. ఈ రెండింటికి ఉన్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను మూడో డిస్కంకు విభజించాలి. సిబ్బంది, ఆస్తుల విభజన, బకాయిలు, ఇతర అంశాలపై చర్యలు తీసుకోవాలి" అని సూచించారు. కొత్త డిస్కం ఏర్పాటుకు ఇప్పటికే రూపొందించిన ప్రతిపాదనల ప్రాథమిక ప్రణాళికను అధికారులు సీఎంకు వివరించారు. వ్యవసాయం, ఎత్తిపోతలు, గ్రామీణ మంచినీటి సరఫరా పథకాలు, జీహెచ్‌ఎంసీ పరిధిలో మంచినీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ వినియోగాన్ని కొత్త డిస్కం

వివరాలు 2లో..


## పంటల ధర పతనంలో చంద్రబాబు ది రికార్డు జగన్



తాడేపల్లి, సెప్టెంబర్ 16: పంటల ధర పతనంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రికార్డు సాధించారని మాజీ సిఎం వైఎస్ జగన్ విమర్శించారు. మంగళవారం ఎక్స్‌లో ఈ మేరకు పోస్ట్ చేశారు. కర్నూలులో కిలో ఉల్లి మూడు రూపాయలని, కిలో టమోటా రూపాయిన్నరని, ధరలు ఇలా ఉంటే రైతులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. కొన్ని వారాలుగా రైతులు లబోదిబోమంటున్నా కనికరం కూడా చూపడం లేదన్నారు.

వివరాలు 2లో..

## జనవరి నుంచి ఎక్కడా చెత్త కనిపించకూడదు



అమరావతి, సెప్టెంబర్ 16: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట ప్రజలకు శుభ్రత పై కొత్త ఆవశ్యకతను గుర్తు చేశారు. అక్టోబర్ 2 వ తేదీ వరకు 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆయన కలెక్టర్లకు ఆదేశించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంలో ఈ ఉద్యమం ప్రారంభం కావడం

వివరాలు 2లో..

## ఎంపీల ఓట్లను రేవంత్ రెడ్డి అమ్ముకున్నారు

- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీల ఓట్లు బీజేపీకి అమ్మేశారని విమర్శ
- 15 ఓట్ల తేడా.. అందులో 8 తెలంగాణ ఎంపీలవేనని ఆరోపణ
- మోదీ, చంద్రబాబుల మెప్పు కోసమే రేవంత్ ఈ పని చేశారని ధ్వజం



వివరాలు 2లో..

## ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం

**మళ్లీ దీపావళి వస్తున్నా పొంగులేటి చెప్పిన బాంబులు పేలలేదు: కేటీఆర్**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు రావడం ఖాయమని, వాటిల్లో ఎన్ని గిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ పార్టీకి ఓటమి తథ్యమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో భద్రాచలం నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశం

వివరాలు 2లో..






మావోయిస్టు పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆయుధాలను వదిలి సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ పాటించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. భారతదేశంలోని పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాల్లో పాల్గొంటామని పేర్కొంది. ఈ మేరకు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. అభయ్ పేరుతో చలామణి అవుతున్న కిషన్‌జీ సోదరుడు మల్లోజుల వేణుగోపాల్ తాజా చిత్రాన్ని ఈ ప్రకటనలో ముద్రించడంతోపాటు తమ నిర్ణయంపై ప్రజలెవరైనా తమ అభిప్రాయాలు పంచుకునేందుకు ఈ-మెయిల్, ఫేస్‌బుక్ ఐడీలను మావోయిస్టుపార్టీ ప్రకటించడం గమనార్హం. ప్రభుత్వం తమ ప్రతిపాదనను అంగీకరించిన వెంటనే ప్రజలు తమ ఆలోచనలు పంచుకునేందుకు వీలుగా ఈమెయిల్ (nampet(2025) @gmail.com), ఫేస్‌బుక్ (nampetalk) ఐడీలను అందుబాటులోకి తెస్తామని ప్రకటించింది. వాస్తవానికి మావోయిస్టులు గతంలో ఎన్నడూ ఇలా చేసిన దాఖలాల్లేకపోవడంతో ప్రకటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నా.. నిఘావర్గాలు మాత్రం ఇది నిజమైన ప్రకటన అనే అభిప్రాయపడుతున్నాయి.

వివరాలు 2లో..

## అక్రమంగా అమెరికాలో అడుగుపెడితే ఉగాండా జైలుకే..!



- అక్రమ వలసదారులకు అమెరికా అధ్యక్షుడి లేటెస్ట్ వార్నింగ్
- భారత సంతతి వ్యక్తి హత్య నేపథ్యంలో ట్రంప్ స్పందన
- బైడెన్ సర్కారు అవలంభించిన విధానాల వల్లే ఈ హత్య జరిగిందని ఆరోపణ.

వివరాలు 2లో..

అమెరికా : అమెరికా లోకి అక్రమంగా ప్రవేశిస్తే ఉగాండా, ఎస్వథిని, సౌత్ సూడాన్ లోని జైళ్లకు పంపిస్తామని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. స్వదేశాలలో నేరాలు చేసి పారిపోయి

## 60 ఏళ్ల వృద్ధుడికి 24 ఏళ్ళ శిక్ష

**నల్గొండ కోర్టు సంచలన తీర్పు**



- పదేళ్ల బాలికపై అత్యాచారం కేసులో వృద్ధుడికి శిక్ష
- నిందితుడికి 24 ఏళ్ల జైలుతో పాటు రూ. 40 వేల జరిమానా
- నల్గొండ జిల్లాలో 2023లో జరిగిన దారుణ ఘటన
- దాదాపు రెండేళ్ల విచారణ తర్వాత కోర్టు కీలక తీర్పు
- బాధితురాలికి రూ. 10 లక్షల పరిహారం అందించాలని ప్రభుత్వానికి ఆదేశం

వివరాలు 2లో..

## 4 వేల మందికి కొత్తగా భూ పట్టాలు

**రెవెన్యూ, అటవీ శాఖలు సమన్వయంతో పనిచేయాలి: మంత్రి పొంగులేటి**



అర శతాబ్దం నుంచి సాగులో ఉన్న 4 వేల మంది రైతులకు కొత్తగా భూమి పట్టాలివ్వనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లా తిరుమలగిరి (సాగర్) మండలంలో సాగులో ఉన్న గిరిజనులకు హక్కులు కల్పించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు.

వివరాలు 2లో..

## పంటల ధర పతనంలో చంద్రబాబు ది రికార్డు జగన్

మొదటి పేజీ తరువాయి
ముఖ్య మంత్రిగా రైతులను ఆదుకోవడంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వం ఉండి ఏం లాభమని ప్రశ్నించారు. క్వింటా ఉల్లిని రూ.1200 కు కొనుగోలు చేస్తామని ప్రకటనల మీద ప్రకటనలు చేశారని, కర్నూలు మార్కెట్లో వేలం వేయించి ఎవరూ కొనడం లేదని చెప్పడానికి చేసిన ప్రయత్నం తప్ప మరొకటి కాదని అన్నారు. తూతూ మంత్రంగా వదిలేశారని తెలిపారు. ఉల్లికి ధర లేదని చెబుతున్నారని, ఆన్‌లైన్ స్టోర్లలో కిలో ఉల్లి రూ.29 నుంచి రూ.32 వరకూ ఉందని వివరించారు. రైతు బజార్లోనూ కిలో రూ.25 కు తక్కువ అమ్మడం లేదని, మరి రైతులకు ధర ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. వారిని ఆదుకునేందుకు కనీస దృష్టి పెట్టకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. టమోటా ధరలు దారుణంగా పడిపోయినా పట్టించుకోవడం లేదని, కొనేవారు లేక రోడ్డు పై పారబోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం రైతుల పంటలు కొనుగోలు చేసి వారికి అండగా నిలవాలని ఆయన సిఎంకు సూచించారు.

## 4 వేల మందికి కొత్తగా భూ పట్టాలు

మొదటి పేజీ తరువాయి
నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని భూ సమస్యలపై మంగళవారం సచివాలయంలో అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యేలు జైవీర్‌రెడ్డి, బాలూనాయక్, రెవెన్యూ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేశ్‌కుమార్, పీసీసీఎఫ్ సి.సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "భూభారతి పైలట్ ప్రాజెక్టులో తిరుమలగిరి(సాగర్) మండలంలో 23 వేల ఎకరాల్లో సర్వే చేపట్టాం. 12 వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించాం. దీనిలో 8 వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయి. 4 వేల ఎకరాలకు పాసుపుస్తకాలు ఉన్నాయి. మిగిలిన 4 వేల ఎకరాలకు కొత్తగా పాసుపుస్తకాలు ఇవ్వాల్సి ఉంది. 3,069 మంది పేరుతో 2,936 ఎకరాలకు బోగస్ పాసుపుస్తకాలు ఉన్నట్లు గుర్తించి రద్దు చేశాం. వీటికి రైతుభరోసా, రైతు బీమా కూడా రద్దు చేశాం. 7 వేల ఎకరాల అటవీ భూమి గుర్తించాం. పేద ప్రజలు సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో రెవెన్యూ, అటవీ శాఖలు మానవీయ కోణంలో ఆలోచన చేయాలి" అని మంత్రి ఆదేశించారు.

## వైఎస్ వివేకా హత్య కేసు పై రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేయండి సుప్రీం కోర్టు

మొదటి పేజీ తరువాయి
మరో పిటిషన్ దాఖలు చేయాలని సునీత కు సుప్రీం ధర్మాసనం సూచించింది. రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు సుప్రీం కోర్టు అనుమతించింది. పిటిషన్ దాఖలు చేసిన ఎనిమిది వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం. మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టు ను ధర్మాసనం ఆదేశించింది. సీబీఐ తదుపరి దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టు నిర్ణయం వెలువడే వరకు అన్ని బెయిల్ రద్దు పిటిషన్ల పై విచారణ వాయిదా వేసింది సుప్రీం కోర్టు. మంగళవారం నాడు వివేకానంద రెడ్డి హత్య కేసు పై సుప్రీం కోర్టు లో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా తదుపరి దర్యాప్తు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కోర్టుకు సీబీఐ తెలిపింది. పిటిషనర్ ఈ కేసులో ఇంకా దర్యాప్తు చేయాలని కోరుతున్నారని.. అందుకు కోర్టు తగిన ఆదేశాలిస్తే తాము దర్యాప్తు కొనసాగిస్తామని సీబీఐ పేర్కొంది. సీబీఐ అభిప్రాయాన్ని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టుకు తెలిపారు.

## ఎన్టీఆర్ సజీవ చరిత్ర పుస్తకం ద్వారా వాస్తవాలు తెలుస్తాయి

మొదటి పేజీ తరువాయి
ఈ పుస్తకంలో పొందుపరిచారు. ఈ పుస్తకాన్ని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్, రచయిత విక్రమ్ పూల రూపొందించారు. ప్రజాస్వామ్య పరి రక్షణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన చంద్రబాబు, వెంకయ్య నాయుడు, అయ్యన్న పాత్రుడు, ఇంద్రసేనారెడ్డిల అభిప్రాయాలతో ఈ పుస్తకాన్ని రూపొందించారు. అయితే, ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ సినిమాల్లో పోషించిన ముఖ్యమైన ఘటనలతో పాటు 1984లో చోటు చేసుకున్న పరిణామాలను వివరిస్తూ ఏవీ ప్రదర్శించారు. దేశ రాజకీయాల్లో 1983 ఒక సంచలనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సజీవ చరిత్ర పుస్తకం ద్వారా 1984లో చోటు చేసుకున్న వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయని తెలిపారు. మూడున్నర దశాబ్దాలపాటు కాంగ్రెస్ పాలనకు 1983 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు ఒక గుణపాఠమని చెప్పుకొచ్చారు. 161 ఎమ్మెల్యేలను అప్పటికప్పుడు రామకృష్ణ స్టూడియోకి వెళ్లి క్యాంప్ పెట్టారని గుర్తుచేశారు. 37 సంవత్సరాల్లో 26 ప్రభుత్వాలు పడగొట్టారని తెలిపారు. 18 నెలలకి ఒక ప్రభుత్వం పోయిందని.. ఈ మహా పోరాటంలో గెలిచింది ఒక్క ఎన్టీ రామారావు మాత్రమేనని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు. ఇంద్రసేనా రెడ్డి ది కీలకపాత్ర..

ప్రజాస్వామ్యం కింద జరిగిన ద్రోహం కింద ప్రజలు తిరగబడ్డారని గుర్తు చేశారు. ఇంద్రసేనా రెడ్డి అప్పట్లో ఎమ్మెల్యేలు తీసుకురావడంలో చాలా కీలకపాత్ర పోషించారని తెలిపారు. దేశంలో నాయకులందరినీ ఒక తాటి మీదకు తీసుకొచ్చేందుకు వెంకయ్య నాయుడు ఎంతో కృషి చేశారని ఉద్ఘాటించారు. ఆరోజు గవర్నర్ రామ్ లాల్ ఏకపక్షంగా వ్యవహారించారని వెల్లడించారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలందరూ ఏకతాటి పైకి వచ్చారని చెప్పుకొచ్చారు. ఎప్పుడూ లేని సంఘీభావం ప్రజలు పెద్ద సంఖ్యలో చూపించారని గుర్తుచేశారు. దేశంలో తమకు ఎవరు అకామిడేషన్ ఇవ్వకపోతే ఒక్క రామకృష్ణ హెగ్డే ఒక్కరే కర్ణాటకలో ఆశ్రయం ఇచ్చారని తెలిపారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే చాలామంది తిరిగి ఇంటికి వెళ్లిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

## 19 న ఛలో మెడికల్ కాలేజ్ తాడోపేడో తేల్చుకోనున్న వైసీపీ..!

మొదటి పేజీ తరువాయి
కౌంటర్ ఇచ్చేందుకు ఇప్పటికే ఆ పార్టీ నేతలు వివిధ ప్రాంతాల్లో కాలేజీలను సందర్శిస్తున్నారు. ఇదే క్రమంలో రాష్ట్రంలో ఒకేసారి అన్ని మెడికల్ కాలేజీల సందర్శనకు వైసీపీ సిద్ధమైంది. ఈనెల 19 న వైయస్సార్‌సీపీ ఛలో మెడికల్ కాలేజీ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఇవాళ ప్రకటించింది. పార్టీ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించింది. తమ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన 10 కొత్త మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈనెల 19న 'ఛలో మెడికల్ కాలేజీ' చేపడుతున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ నెల 19 న ఆయా మెడికల్ కాలేజీల వద్దకు వెళ్లే పార్టీ యువజన, విద్యార్థి విభాగాల ప్రతినిధులు అన్ని వాస్తవాలను ప్రజలకు వివరిస్తారని పార్టీ తెలిపింది. శాంతియుతంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తారని వెల్లడించింది. ఈ మేరకు వైయస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఓ ప్రకటన విడుదల చేశారు. పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున 'ఛలో మెడికల్ కాలేజీ'లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు కాలేదని, కేవలం సగం సగం బిల్డింగ్ లు కట్టి వదిలేసారని ఆరోపిస్తూ టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయా ప్రాంతాలకు వెళ్తున్నారు. దీనికి కౌంటర్ గా ఇప్పుడు వైసీపీ కూడా తాము కట్టిన మెడికల్ కాలేజీల్ని ప్రజలకు చూపించడం ద్వారా వాస్తవాలను బయటపెడతామని ప్రకటించింది. అయితే ప్రభుత్వం దీనికి అనుమతిస్తుందా లేదా అన్నది తేలాల్సి ఉంది.

# ఆయుధాలు వదిలేస్తాం..

**ప్రకటనలో ఏముందంటే..**
ఆగస్టు 15వ తేదీతో ఉన్న ఈ ప్రకటన నెల రోజుల తర్వాత మంగళవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. ప్రధానమంత్రి, హోంమంత్రి, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, హోంమంత్రులతోపాటు శాంతిచర్చలకు అనుకూల వైఖరిని అవలంబించిన పాలక, ప్రతిపక్ష పార్టీలు, శాంతికమిటీ సభ్యుల ముందు తమ వైఖరిని స్పష్టం చేస్తున్నామని మావోయిస్టు పార్టీ ప్రకటించింది. 'ఈఏడాది మార్చి చివరి నుంచి మా పార్టీ ప్రభుత్వంతో శాంతిచర్చలకు నిజాయతీగా ప్రయత్నిస్తోంది. మే 10న పార్టీ ప్రధాన కార్యదర్శి స్వయంగా పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరుతో ప్రకటన విడుదల చేశారు. పార్టీ ఆయుధాలను వదులుకుంటున్నట్లు ప్రస్తావించారు. ప్రభుత్వానికి కాల్పుల విరమణ ప్రతిపాదించారు. అత్యంత కీలకమైన ఈ అంశంపై పార్టీ అత్యున్నత నాయకత్వ సహచరులతో సంప్రదించడానికి నెల సమయం కోరారు. కానీ కేంద్రం అనుకూల వైఖరిని వ్యక్తం చేయలేదు. బదులుగా 2024 జనవరి నుంచి జరుగుతున్న సైనికదాడుల్ని తీవ్రతరం చేసింది. పర్యవసానంగా మే 21న మాడ్‌లోని గుండెకోట్ సమీపంలో జరిగిన భీకర దాడిలో పార్టీ ప్రధానకార్యదర్శి బస్వరాజ్‌తోపాటు 28 మంది మరణించారు. బస్వరాజ్ ఆలోచనలకు అనుగుణంగా శాంతిచర్చలను ముందుకు తీసుకెళ్లాలని మేం ఈ నిర్ణయం తీసుకొని పత్రికాప్రకటన విడుదల చేస్తున్నాం. దేశప్రధాని ఆయుధాలను విడిచిపెట్టి ప్రధానస్రవంతిలో చేరాలని నిరంతరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా మేం ఆయుధాలను వదలాలని నిర్ణయించుకున్నాం. ఈఅంశంపై కేంద్రహోంమంత్రి లేదా ఆయన నియమించిన ప్రతినిధి బృందంతో చర్చలు జరపడానికి మేం సిద్ధం. కానీ మా మారిన అభిప్రాయం గురించి పార్టీకి తెలియజేయాలి. ఇది మా బాధ్యత. పార్టీకి ఈ అంశాన్ని వివరించి శాంతిచర్చల్లో పాల్గొనే సహచరులతో ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేస్తాం. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహచరులతో, జైళ్లలో ఉన్న వారితో సంప్రదించేందుకు మాకు నెల సమయం ఇవ్వండి. ఈ విషయమై ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారా మా అభిప్రాయాలను పంచుకోవడానికీ మేం సిద్ధం. అందువల్ల నెలరోజులపాటు కాల్పుల విరమణ ప్రకటించి.. గాలింపుచర్యలను నిలిపివేయడం ద్వారా శాంతిప్రక్రియను ముందుకు తీసుకెళ్లడమనేది మీ అనుకూల వైఖరిపై ఆధారపడి ఉంటుంది" అని అభయ్ వివరించారు.

# ఎంపీల ఓట్లను రేవంత్ రెడ్డి అమ్ముకున్నారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఓట్లను ఆయన బీజేపీకి అమ్ముకున్నారని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు
చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ విష యంలో రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయారని వ్యాఖ్యానిం చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ తమ అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 315 ఓట్లు పడ్డాయని ట్వీట్ చేశారని, కానీ వాస్తవానికి ఆయనకు 300 ఓట్లు మాత్రమే వచ్చాయని కౌశిక్ రెడ్డి గుర్తుచేశారు. గల్లంతైన ఆ 15 ఓట్లలో 8 ఓట్లు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల వేనని ఆయన ఆరోపించారు. ఈ ఎనిమిది మంది ఎంపీలు ఎన్డీఏ అభ్యర్థికి ఓటు వేసి, ఆ తర్వాత కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీలను కలిశారని తెలిపారు. తనకు ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు స్వయంగా ఈ విషయం చెప్పారని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ, చంద్రబాబులతో ఉన్న సంబంధాల కారణంగానే రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాలకు ద్రోహం చేస్తున్నారని కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తారు. "రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ గురించి మాట్లాడుతుంటే, ఇక్కడ తెలంగాణ ముఖ్యమంత్రే ఓట్లను దొంగిలిస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పారని అభ్యర్థిని నిలబెట్టి, మోదీ చెప్పారని ఓట్లను అమ్ముకున్నారు" అని ఆయన విమర్శించారు. గురు దక్షిణ పేరుతో రేవంత్ రెడ్డి.. మోదీ, చంద్రబాబులకు మేలు చేస్తున్నారని, సొంత పార్టీ బలపరిచిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి వెన్నుపోటు పొడిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి నాశనం చేస్తున్నారని, ఆయన కాంగ్రెస్‌కు ముఖ్యమంత్రా లేక బీజేపీకి ముఖ్యమంత్రా అని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రులకు కూడా తెలియకుండా సీబీఐ విచారణకు ఆదేశించడం బీజేపీతో కుమ్మక్కైన దానికి నిదర్శనమని ఆరోపించారు. ఇదేవిధంగా, తెలంగాణకు రావాల్సిన రాజ్యసభ సీటును కూడా పక్క రాష్ట్రానికి చెందిన వ్యక్తికి అమ్ముకున్నారని, గ్రూప్-1 పోస్టుల భర్తీలోనూ అవకతవకలు జరిగాయని ఆయన విమర్శించారు.

# 60 ఏళ్ల వృద్ధుడికి 24 ఏళ్ళ శిక్ష

పదేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో 60 ఏళ్ల వృద్ధుడికి న్యాయస్థానం కఠిన శిక్ష విధించింది. నల్గొండ జిల్లాలో సంచలనం సృష్టించిన ఈ ఘటనలో నిందితుడిపై నేరం రుజువు కావడంతో 24 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధిస్తూ మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. నల్గొండ మండలం అన్నెపర్తి గ్రామంలో 2023 మార్చి 28న ఈ దారుణం చోటుచేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటరిగా నిద్రిస్తున్న పదేళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన వృద్ధుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు మరుసటి రోజు నల్గొండ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితుడిని అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టారు. దాదాపు రెండేళ్లకు పైగా సాగిన విచారణ అనంతరం, సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధారించింది. ఈ మేరకు అతనికి 24 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 40,000 జరిమానా విధించింది. అంతేకాకుండా, బాధితురాలికి ప్రభుత్వం తరఫున రూ. 10 లక్షల నష్టపరిహారం అందించాలని కూడా కోర్టు తన తీర్పులో ఆదేశించింది.

## విద్యుత్ శాఖ ఏడీఈ ఇంట్లో 2 కోట్ల నోట్ల కట్టలు..

- మొదటి పేజీ తరువాయి
ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ. 2.18 కోట్ల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నగదుతో పాటు భారీగా స్థిరాస్తులు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది.
హైదరాబాద్‌లోని ఖరీదైన ప్రాంతాల్లో ఒక ఇల్లు, జీ5 భవనం, రెండు ప్లాట్లు, 1000 గజాల వ్యవసాయ భూమి ఉన్నట్లు తేలింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో 10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 'అమ్‌థార్ కెమికల్స్' అనే రసాయన పరిశ్రమను కూడా గుర్తించారు. వీటితో పాటు బంగారు ఆభరణాలు, రెండు కార్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ వర్గాలు తెలిపాయి.
అంబేద్కర్ మీద ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం

- మొదటి పేజీ తరువాయి
నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'అబద్ధపు హామీలతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయలేక.. పదేపదే గత ప్రభుత్వంపై నెపం నెట్టేస్తోంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని చెప్పే ధైర్యం కాంగ్రెస్‌కు లేదు.. చేరామని చెప్పే దమ్ము ఆ ఎమ్మెల్యేలకు లేదు. ఆ స్థానాల్లో వచ్చే ఉపఎన్నికల్లో భారాస అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలి. రానున్న రోజుల్లో పంచాయతీ ఎన్నికలు మొదలుకొని.. అసెంబ్లీ ఎన్నికల వరకూ అన్నింటిలోనూ భారాసదే విజయం. గత దీపావళికి బాంబులు పేలతాయని మంత్రి పొంగులేటి అన్నారు. మళ్లీ దీపావళి వస్తోంది కానీ ఏమీ లేదు. ఈసారి పాలేరులో ఆయన ఎలా గెలుస్తారో చూద్దాం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## రాజధాని కీలక ప్రాంతాల్లో భూగర్భ విద్యుత్ కేబుల్

- మొదటి పేజీ తరువాయి
పరిధిలోకి తీసుకురావాలని ఇందులో ప్రతిపాదించినట్లు వారు వివరించారు. సమీక్షలో విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, విద్యుత్ సంస్థలు, సింగరేణి సీఎండీలు ముషారఫ్, వరుణ్‌రెడ్డి, బలరాం, హరీశ్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, తెలంగాణ రెడ్కో ఛైర్మన్ శరత్, ఎండీ అనీల తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా అమెరికాలో అడుగుపెడితే ఉగాండా జైలుకే..!

మొదటి పేజీ తరువాయి
తమ దేశం లోకి వస్తున్నారని అక్రమ వలసదారుల పై ఆయన మండిపడ్డారు. అమెరికా లోకి వచ్చి మళ్లీ నేరాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బైడెన్ సర్కారు అవలంభించిన విధానాల వల్ల నేరస్థులు అమెరికా గడ్డ పై స్వేచ్ఛగా తిరుగుతున్నారని విమర్శించారు.
డల్లాస్ లో భారత సంతతికి చెందిన నాగమల్లయ్య దారుణ హత్య పై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. నాగమల్లయ్యను చంపిన హంతకుడు యోర్దానిస్ కోబోస్ మార్టినెజ్ క్యూబా పౌరుడని, అమెరికా లోకి అక్రమంగా వచ్చాడని తెలిపారు. గతంలో చిన్న పిల్లల పై అఘాయిత్యం, వాహనాల దొంగతనం కేసులో మార్టినెజ్ ను పోలీసులు జైలుకు పంపించారని చెప్పారు. అయితే, ట్రంప్ ప్రభుత్వ విధానాల వల్ల మార్టినెజ్ జైలు నుంచి విడుదలయ్యాడని, తాజాగా నాగమల్లయ్యను హత్య చేశాడని తెలిపారు. చట్టాలను కఠినంగా అమలు చేసి ఉంటే మార్టినెజ్ బయటకు వచ్చేవాడు కాదన్నారు. మార్టినెజ్ ను క్యూబాకు డిపోర్ట్ చేసే ప్రయత్నం చేసినా ఆ దేశం అంగీకరించ లేదన్నారు. అందుకే తమ ప్రభుత్వం ఇలాంటి నేరస్థులను అటు వారి స్వదేశానికి పంపకుండా, ఇటు అమెరికాలోనూ ఉండనివ్వకుండా మూడో దేశానికి పంపిస్తున్నామని ట్రంప్ పేర్కొన్నారు. ఇలాంటి నేరస్థులను ఉగాండా, ఎస్వతిని, సౌత్ సూడాన్ వంటి దేశాలకు పంపించి, అక్కడి జైళ్లలో ఉంచుతున్నామని తెలిపారు. అమెరికా లోకి అక్రమంగా వచ్చి నేరాలకు పాల్పడే వారికి ఇదే గతి పడుతుందని ట్రంప్ హెచ్చరించారు.

# లండన్‌లో దిగ్గజ వ్యాపారవేత్తలతో మంత్రి నారా లోకేశ సమావేశం

మొదటి పేజీ తరువాయి
అని మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు.
ఈ ఉన్నత స్థాయి సమావేశం ద్వారా రాష్ట్రానికి పెద్ద ఎత్తున విదేశీ పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ -2025 లో పాల్గొనాల్సిందిగా గ్లోబల్ లీడర్లను ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ఆహ్వానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలుచేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు, ఇప్పటివరకు రాష్ట్రానికి వచ్చిన భారీ పెట్టుబడులు, కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలను మంత్రి లోకేశ్ వారికి వివరించారు. గత 15 నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. 10,06,799 కోట్ల విలువైన 122 భారీ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చిందని, రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే పరిశ్రమల కోసం ఒక లక్ష ఎకరాల భూమి కలిగిన పారిశ్రామిక క్లస్టర్లను ప్రభుత్వం సిద్ధం చేసిందని లోకేశ్ తెలిపారు. మరో ఏడాదిలో ఈ పెట్టుబడులను రెట్టింపు చేయాలన్నది ఏపీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఏపీలో పోర్టు ఆధారిత పారిశ్రామికీకరణ, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇన్నోవేషన్, ఆధునిక తయారీరంగం వంటి అంశాలను ఈ సమావేశంలో లోకేశ్ హైలైట్ చేశారు. పెట్టుబడులతోపాటు శాశ్వత ఆర్థికావకాశాలను ఇన్వెస్టర్లకు వివరించే ప్రయత్నం చేశారు.






**సెప్టెంబర్ 16 (సి కె న్యూస) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి** ప్రభుత్వ బడిలోనే మెరుగైన విద్యా అందుతుందని మనూర్ మండలం దవ్వూర్ అంబేద్కర్ సంఘం నాయకులు ఉమాకాంత్ అన్నారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం నోట్ బుక్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. తన తండ్రి తుకారం ఐదో వర్ధంతి సందర్భంగా తన సోదరులు రాజు ,శివ ల ఆధ్వర్యంలో చేశారు. గత రెండేళ్ల నుంచి విద్యార్థులకు నోట్ బుక్స్ పంపించడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పాఠశాల సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

# కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టండి

- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి
- డిల్లీలో కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాంమోహన్ కు రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేసిన మంత్రి తుమ్మల
- భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఎయిర్ పోర్ట్



**సి కె న్యూస్ ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.మంగళవారం నాడు డిల్లీలో రాంమోహన్ నాయుడు ను కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం పై చర్చించారు.కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేయగానే స్పందించి ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరపున ఫీజు బులిటీ సర్వే చేసినందుకు రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.ఫీజుబులిటీ సర్వే లో ప్రతిపాదిత స్థలం ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేశామని అక్కడ త్వరగా ఫీజుబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు.

జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీసీ

బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెం లో ఏర్పాటు చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బిడ్డెన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

## నన్నూరి పెంటమ్మ మృతి చెందినది వారి కుటుంబానికి కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అరదీప్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** కూరేళ్ల గ్రామంలో నన్నూరి పెంటమ్మ అనారోగ్యంతో మృతి చెందినది వారి కుటుంబానికి కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి వారి సహకారంతో కూరెళ్ళ తాజా మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య వారి కుటుంబానికి పరామర్శించి 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్ జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్ మండల రైతు విభాగం అధ్యక్షుడు పుట్ట నర్సిరెడ్డి మండల నాయకుడు మోతే యాదగిరి రెడ్డి విద్యార్థి విభాగం మండల కార్యదర్శి కూరేళ్ల మణికుమార్ నాయకులు గుండా బాలాజీ బూరుగు భాషయ కన్నెబోయిన శంకరయ్య వేట ప్రభాకర్ రెడ్డి మోతే నందా రెడ్డి కోరకుప్పల మహేష్ భాష బోయిన యాదగిరి మాలి శంకర్ రెడ్డి వేట వెంకటకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ వియోచన దినంగా ప్రభుత్వం అధికారికంగా జరిపించాలని ఎమ్మార్వో గారికి వినతి పత్రం




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :మన భారతదేశ మాజీ కేంద్ర హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ దృడ సంకల్పంతో తెలంగాణ లో రజాకారుల నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కల్పించి దేశంలో అంతర్భాగం చేసినటువంటి సెప్టెంబర్ 17లి తేదీని తెలంగాణ విమోచన దినంగా ప్రభుత్వం అధికారికంగా జరిపించాలని ఈరోజు ఆత్మకూర్ మండల కేంద్రంలోని ఎం ఆర్ ఓ ఆఫీసులో మండల బిజెపి అధ్యక్షులు గజరాజ్ కాశీనాథ్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ గారికి మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రాగటి మత్స్యగిరి,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, మండల బీజేవైఎం అధ్యక్షులు పైల్ల ప్రశాంత్, మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి లోడి మహేష్, జిల్లా నాయకులు మజ్జిగ నరేష్ ,బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, యాస వెంకట్ రెడ్డి, మండల నాయకులు బబ్బూరి శివలింగం, బాల నర్సయ్య గౌడ్, కోరే లక్ష్మణ్ , మైనారిటీ నాయకులు అబ్బాస్, బీజేవైఎం నాయకులు బొజ్జ పవన్, పంజాల వివేకానంద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ను పరిశీలించిన హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్

**సెప్టెంబర్ 16 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండలం చందాయి పేట గ్రామంలో మంగళవారం నాడు ఇందిరమ్మ ఇల్లును తనకి చేసి, సకాలంలో బిల్లులు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు



బెస్మిట్ ఫోటో అయిన వెంటనే పది రోజుల్లోపు బేస్ మీట్ బిల్లులు పడుతున్నవి అని లబ్ధిదారులు తెలిపారు, ప్రభుత్వం ఇచ్చిన ఐదు లక్షలతో ఇంటి నిర్మాణం చేసుకోవాలి లేదా మీపై చాలా భారం పడుతుంది మీరు కొంచెం పెద్దగా ఇల్లు నిర్మించుకోవాలి అనుకుంటే అప్పు కాకుండా కొద్ది మేరకు ఏరియా పెంచుకొని ఇల్లు నిర్మించుకోవాలి, అని వారు హెూసింగ్ ఏ ఈ రియాజోద్దీన్, సూచించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కృష్ణ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# అపరిచిత లింక్స్ ఓపెన్ చేయొద్దు: ఎస్ఐ



**సెప్టెంబర్ 16 (సి కె న్యూస్) నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.** సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణఖేడ్ ఎస్సై విద్యా చరణ్ రెడ్డి హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో అకౌంట్లను హ్యాక్ చేసి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఈ మోసాల వల్ల చాలామంది డబ్బులు కోల్పోయి పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింకులను ఓపెన్ చేయవద్దని ఆయన ప్రజలకు సూచించారు.



**సెప్టెంబర్ 16 (సి కె న్యూస్) నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.** మిషన్ భగీరథ సబ్ డివిజన్ నారాయణఖేడ్ %+తీఅఽ% లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న షాబుద్దీన్ 45 రాత్రి సమయం 1:30 కి గుండెపోటుతో మరణించడం జరిగింది ఇద్దరు కుమారులు ఒక కుమార్తె సుజావుద్దీన్ ఇంటర్ 17 %ఎముతీం అతీంష్ట్రుఽ 1%ష్ట్ర 14 ఎముతీ%'%ం% ఐషా 6%ష్ట్ర% క్లాస్ 11 %ఎముతీ%'%ం% అస్మా %చీఝుఓ 36 ఎముతీం ష్ట్రశీబంవ% వైఫ్ %జఅశ్రీశ్రీఝుస్త్రవ% కుప్ప నగర్ మండలం జై రై సంఘం జిల్లా సంగారెడ్డి....

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఆత్మకూర్ ఎం మండలంలోని పలు గ్రామాల్లో ఎంతో ఘనంగా జరుపుకున్నారు

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా మండల%శీ% లోని కూరెళ్ళ పల్లెర్ల పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ గుర్రం యాదగిరి రెడ్డి,కామ్రేడ్ చాకలి (చిట్యాల )ఐలమ్మ కామ్రేడ్ బొమ్మగాని ధర్మబీక్షం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు జరిగినటువంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను నేడు కేంద్రాన్ని పాలిస్తున్నటువంటి భారతీయ జనతా పార్టీ వక్రీకరిస్తూ హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంలా చిత్రీకరిస్తున్నారనీ,ఆనాడు నిజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో పాల్గొన్న మగ్దూ%శీ% మోహినోద్దీన్,షేక్ బందగి,శోయ బుల్లాఖాన్ వారు ముస్లింలు కాదా అని ప్రశ్నించారు. చరిత్ర ఒక రకంగా ఉంటే వారి పబ్బం గడపడం కొరకు చారిత్రాత్మకమైన పోరాటాన్ని ఈ రకంగా వాడుకోవడం ప్రజలు సహించరని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను నేటి యువతకు తెలిసే విధంగా పాఠ్యాంశాలలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రాంతంలో




కమ్యూనిస్టు పార్టీ సాగించినటువంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టు నాయకులు అమరులైనారు. 3000 గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టులది అని ఆయన అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జల్ది రాములు, జక్క దయాకర్ రెడ్డి, గుర్రం రాజమణి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యాస బుచ్చిరెడ్డి, సోలిపురం లింగారెడ్డి, ,కసరబోయిన సత్తయ్య, కలవల నరసయ్య,బొబ్బల లాల్ రెడ్డి, సిపిఐ నాయకులు సుల్తాన్ పురుషోత్తం,మజ్జిగ నరసయ్య, అంబుజు రాములు దుర్గపతి నరసింహ గోపాల్ వీరస్వామి,రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :ఆత్మకూర్ ఎం పల్లెర్ల గ్రామంలో తెలంగాణ రైతంగా సాయధ పోరాట వారోత్సవాలను సిపిఐ పార్టీ నాయకులు జెండా ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ రైతంగా సాయుద పోరాటం కేవలం భూస్వాముల అణచివేతకే వ్యతిరేకంగా కాకుండా స్వాతంత్ర తర్వాత కూడా నిజమైన ప్రజాస్వామ్యం కోసం పోరాడిన అమరవీరులు అని అన్నారు ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి మరుపాక వెంకటేష్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి అంబోజు రాములు, సీనియర్ నాయకులు లింగారెడ్డి, యాదిరెడ్డి,గోపాల్



నర్సయ్య,ఎల్లయ్య,కిష్టయ్య,నర్సిరెడ్డి, రాంరెడ్డి,గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి,స్వామి,లెనిన్, అర్జున్ వెంకన్న, పాలుగోన,రాజ్యలక్ష్మి, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు



**సెప్టెంబర్ 16 (సి కె న్యూస్) నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.** ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు చూసే మోది పని చేస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. మంగళవారం మోడీ జన్మదినం సందర్భంగా నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, స్థానిక మాజీ ఎమ్మెల్యే విజయ్పాల్ రెడ్డి, బిజెపి నేత సంగప్ప హాజరై రక్తదాన శిబిరం ప్రారంభించారు. దేశం గర్వించేల మోడీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఆర్భాటాలు లేకుండా సేవ కార్యక్రమాలు చేయాలని ఉద్దేశంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు వారు అన్నారు. వర్గ విభేదాలు లేకుండా దేశ ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తుందని అన్నారు.

# ఏపీ డిఎస్సీ, పోలీస్, నీట్ లో ఉద్యోగాలు సాధించిన

- నాయిబ్రాహ్మణ ఆణిముత్యాలను ఘనంగా సన్మానించిన..
- ఎమ్మిగనూరు నాయిబ్రాహ్మణ సేవాసంఘం.
- తల్లిదండ్రులు పిల్లలకు ఏమి ఇవ్వకున్నా చదువు ను ఇవ్వండి..
- ఏపీ నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్ర డైరెక్టర్ పాలేటి విజయ్ కుమార్.

**(సీ కే న్యూస్)** ఏపీ మెగా డిఎస్సీ 2025 లో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన,పోలీస్ శాఖ లో ఉద్యోగాలు సాధించిన, నీట్ లో ఎంబి బి ఎస్ సాధించిన వారికి ఎమ్మిగనూరు నాయిబ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు పట్టణంలోని కోర్ట్ రోడ్డులో ఉన్న స్థానిక శ్రీ సీతారామాంజనేయ దేవాలయం నందు ఎమ్మిగనూరు నాయిబ్రాహ్మణ సేవాసంఘం ప్రసిడెంట్ ఎం.నరసయ్య,వైస్ ప్రసిడెంట్ యం. గిడ్డయ్య,సెక్రెటరీ ఎం. యల్లప్ప,క్యాషియర్ ఎం. శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథులు గా పాల్గొన్న ఏపీ నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్ర డైరెక్టర్ పాలేటి విజయ్ కుమార్ పాల్గొని మెగా డిఎస్సీ 2025 లో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన, పోలీస్ శాఖలో ఉద్యోగాలు సాధించిన, నీట్ లో ఎంబి బి ఎస్ సాధించిన వారిని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏపీ నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్ర డైరెక్టర్ పాలేటి విజయ్ కుమార్ మాట్లాడుతూ

నాయిబ్రాహ్మణులలో ఇంతమంది ఉద్యోగాలు సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే ఎంతో కష్టపడి, కష్టాలకు ఓర్చి, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్న తమ పిల్లలను ఒక మంచి చదువు చదివించి, ఈ రోజు వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దినందుకు, తల్లిదండ్రులకు, వారికి చదువు చెప్పిన గురువులకు, ఎన్నో కష్టాలతో కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించిన వారికి అభినందనలు తెలిపారు. ఎమ్మిగనూరు లో నాయిబ్రాహ్మణ సేవా సంఘం ఏర్పాటు చేసుకొని ఇంతమంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు సంఘ సభ్యులను అభినందించారు. ఎమ్మిగనూరు లో నాయిబ్రాహ్మణ సేవా సంఘం ఏర్పాటు చేసుకొని అభివృద్ధి బాటలో పయనిస్తుందని, అందుకు మన నాయిబ్రాహ్మణ సామాజిక సభ్యులు అందరు ఐకమత్యం తో కలసి సాగాలని పిలుపునిచ్చారు. ముందు, ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని, అందుకు కావాల్సిన నా వంతు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పదహారు వేల మెగా డిఎస్సీ 2025 ను ప్రకటించి ఉద్యోగాలు ఇచ్చినందుకు, అలాగే పోలీస్ శాఖలో ఉద్యోగాలు ప్రకటించి, ఉద్యోగాలు ఇచ్చినందుకు ధన్యవాదములు తెలిపారు.

# “వికలాంగుల హక్కుల పోరాట సమితి VHPS చేయుత చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి CPHPS మరియు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ ముట్టడి ...”

**ఆత్మకూర్ (ఎం) మండలం,తాశీల్దార్ కార్యాలయం సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**

“పెన్షన్లు పెంచే వరకు మానవతా వాదులుగా పోరాటం చేస్తూనే ఉంటాం ...”

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఈరోజు వికలాంగులతో పోరాట సమితి చేయూత పింఛన్ దారుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ – ఎంస్పీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (ఎం) మండలం తహసీల్దార్ కార్యాలయం ముట్టడి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు – ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు 6000 పెన్షన్ చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని అన్నారు. రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా ఉండటం 45 లక్షల మంది పెన్షన్ దారులను మరియు కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న పది లక్షల మందిని అన్యాయం చేయడమే అని తక్షణమే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు ఇచ్చిన కార్యచరణలో భాగంగా ఈరోజు తాహాశీల్దార్ ముట్టడి వికలాంగులు మరియు చేయూత పెన్షన్ తీసుకునే పెన్షన్ దారులతో ముట్టడించామని ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా నిమ్మకు




నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు లేనిపక్షంలో ఈనెల 20వ తారీఖున గ్రామ గ్రామాన నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని అన్నారు. 45 లక్షల మంది వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని మరియు కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఇదే వైఖరితో నిర్లక్ష్యంగా ఉంటే రాబోయే రోజులలో 55 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని అన్నారు. ... అనంతరం తహసీల్దార్ కార్యాలయం లో స్థానిక అధికారి గారిని కలసి పెన్షన్లు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ...
%వీ౯ూా% రాష్ట్ర నాయకులు
%మీ౯ూా% జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,
%ఎవూా% జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్,
%ఎవూా% మండల అధ్యక్షులు సిరిపురం శ్రీనివాస్,
%ఎవూా% పట్టణ అధ్యక్షులు యాస వెంకట్ రెడ్డి,
పరకాల సతీష్ గౌడ్,మందుల నారాయణ,దంతురి వెంకటేష్,చిన్నం మల్లేష్,ఏషాబోయిన శ్రీలత,దుప్పల్లి లక్ష్మీ, బద్దుల గౌరమ్మ,
వృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు గట్టు రాములు మాదిగ,కోల మల్లేష్ గౌడ్,బొక్క యాది రెడ్డి,
ఎలిమినేటి యాదయ్య,వేముల మల్లయ్య,నాతి భిక్షపతి గౌడ్,జామాండ్ల మల్లయ్య,మజ్జిగ ఐలయ్య, రాచమళ్ళ రవి,మందుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 16 న ఓజోన్ పరిరక్షణ దినోత్సవం



**సి కె న్యూస్ సెప్టెంబర్ 16 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**జన విజ్ఞాన వేదిక ధర్మసాగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో , జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ఓజోన్ పరిరక్షణ దినోత్సవం 16 సెప్టెంబర్ పురస్కరించుకొని ఓజోన్ పొర క్షీణత మానవాళికి ముప్పు అను అంశాల ,వైజ్ఞానిక సదస్సు ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు కీలక ఉపన్యాసం భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు

సురేష్ చేస్తూ ఓజోన్ పొర భూమిని హానికరమైన అల్ట్రా వైలెట్ కిరణాల నుండి రక్షిస్తుంది .పరిశ్రమల నుండి విడుదలయ్యే క్లోరో ఫ్లోరో కార్బన్ లు, ఇతర హానికర వాయువులు ఓజోన్ పొరను నాశనం చేస్తున్నాయి. దానివల్ల జీవావరణం దెబ్బతింటూ ఆరోగ్య, పర్యావరణ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి .అందుకే ప్రతి ఒక్కరం పర్యావరణహిత ఉత్పత్తులను వాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, పద్మజ, రాజమ్మ, కిరణ్మయి, రామకృష్ణ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకుడు వేముల నాగరాజు కి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.జి పిచ్చయ్య** :చింతకాని మండలం నాగులంచ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు ఐఎన్టీయూసీ సభ్యులు వేముల నాగరాజు 35 సంవత్సరాలు అకాల మరణం పట్ల మండల కాంగ్రెస్ గ్రామ కాంగ్రెస్ కమిటీలు తీవ్ర సంతాపాన్ని వ్యక్తపరిచి వారు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసినారు వేముల నాగరాజు పార్థీవదేవం పై మూడు రంగుల కండవును కప్పి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించినారు వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసినారు చురుకైన కార్యకర్త ఆ కాలం మరణం చెందటం పట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు గ్రామ మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి బసవయ్య తీవ్ర విచారాన్ని వ్యక్తపరిచినారు ఈ సంతాపం తెలిసిన వారిలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మేడా రాంబాబు కంభం సత్యనారాయణ బైరు సైదులు దుగ్యాలఉప్పలయ్య బల్లి ఉపేందర్షేక్ ఎస్ కే జానీ మేడ సురేష్ తుపాకుల శ్రీను మరియు పద్మశాలి సంఘ నాయకులు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సభ్యులుతదితరులు పాల్గొని నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు

# పలువురిని పరామర్శించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



**సీ కె న్యూస్ చింతకాని ప్రతినిధి.జి పిచ్చయ్య**

మొదటిగా జగన్నాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ ఆలస్యం నాగయ్య ని పరామర్శించడం జరిగింది

అనంతరం నరసింహాపురం గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ లోయ మల్లికార్జున రావు ని పరామర్శించడం జరిగింది

అనంతరం నేరడ గ్రామంలో చింతకాని పిఎస్సి డైరెక్టర్ నన్నక కోటయ్య ని పరామర్శించడం జరిగింది

అనంతరం కోమట్ల గూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ వేముల నర్సయ్యను పరామర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావు జిల్లా రైతు నాయకులు మంకెన రమేష్ గారు మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు మాజీ ఎంపీపీ రత్నాకర్ గారుమండల యూత్ నాయకులు పిన్నెల్లి శీను గారు సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు కన్నబోయిన కుటుంబరావు మాజీ సర్పంచ్ సురేష్ మాజీ ఎంపీటీసీ భగవాన్ మాజీ సర్పంచ్ కొండలు సీనియర్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ మాజీ సర్పంచ్ సిలార్ మాజీ సర్పంచ్ వేముల నరసయ్య నాయకులు %అ%కొండలు ఉపేంద్ర సీతారాం రెడ్డి వెంకట శీను అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి . జి పిచ్చయ్య**:మండల పరిధిలోని నేరడ గ్రామానికి చెందిన షేక్ రంజాన్ బి 60 వేల రూపాయలు చెక్కు అందించడం జరిగింది అంబటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అఫ్జల్ గారు ఎస్సీ మండల సెల్ అధ్యక్షులు వనం చిన్నప్ప గ్రామ కాంగ్రెస్ నాయకులు షేక్ సుభాని మైనార్టీసెల అధ్యక్షులు షేక్ ఇసుబ్ మీయ పులిపాటి నాగరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ యాకుబ్ పాషా తవటపు సాయి బూత్ కన్వీనర్ షేక్ షర్ఫుద్దీన్ షేక్ బాబు షేక్ నాగుల షేక్ బాషా పులిపాటి రవి తదితరులు పాల్గొన్నారు

# యూనిట్ల అనుమతులు నిర్దిష్ట సమయంలోగా ఇవ్వాలి..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- డిమాండ్ ను బట్టి నైపుణ్య శిక్షణ ఇవ్వాలి
- జిల్లా స్థాయి టిజి ఐ-పాస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-16**

జిల్లాలో యూనిట్ల స్థాపన అనుమతికై వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలు నిర్దిష్ట సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి టిజి ఐ-పాస్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో 4 జూన్, 2025 లో నిర్వహించిన గత సమావేశంలో చర్చించిన 25 యూనిట్లకు సంబంధించి వివిధ రకాల 57 అనుమతుల విషయమై అభ్యంతరాలను శాఖల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ఇట్టి యూనిట్లలో గ్రానైట్, రైస్ మిల్లులు, క్రూడ్ పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తదితరాలున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు వనరులు ఉన్నాయన్నారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. అనుమతులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వేగంగా ఇవ్వాలన్నారు. అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తి పిదప ఖమ్మం కేంద్ర బిందువు అవుతుందన్నారు. డిగ్రీ కళాశాల, ఐటిఐ లలో పరిశ్రమల్లో డిమాండ్ ఉన్న కోర్సులకు సంబంధించి శిక్షణకు కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలలో ఏ ఏ పరిశ్రమలో ఏ ఏ రకాల ఉపాధికి ఆస్కారం ఉన్నదో, ఆ దిశగా మానవ వనరులను తీర్చిదిద్దాలన్నారు. పరిశ్రమల స్థాపనతో స్థానిక యువతకు ఉపాధి కలుగుతుందని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఇండస్ట్రీస్ జీఎం సీతారాం, ఏడి మైన్స్ సాయినాథ్, ఆర్డీవో వెంకటరమణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్, వివిధ శాఖల అధికారులు, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు పి. యుగంధర్, ప్రధాన కార్యదర్శి కె. గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన పీఎస్ఆర్ ట్రస్ట్



**సికె న్యూస్ ప్రతినిధి ఏదులాపురం** : ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనలతో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి సేవా కార్యక్రమం చేపట్టింది.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో సెప్టెంబర్ 1 నుంచి 10 వరకు మరణించిన 13 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు దుఃఖంలో మునిగిన కుటుంబాలను పరామర్శిస్తూ.... వారికి అండగా నిలిచారు. ఆపద సమయంలో తోడుగా నిలిచిన ఈ సహాయం పట్ల బాధిత కుటుంబాలు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నాయుడుపేట, టీచర్స్ కాలనీ, పెద్దతండా కాలనీ, కోట నారాయణపురం, వెంకటగిరి, గుదిమళ్ల, తెల్దారుపల్లి, ఏదులాపురం, ముత్తగూడెం, రెడ్డిపల్లి, చిన్నతండా తదితర గ్రామాలకు ఈ సాయం అందింది.

పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గదర్శకత్వంలో చేపడుతున్న ఈ సహాయక కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# ప్రకృతి విపత్తు ల నిర్వహణ కు పరికరాలు అందజేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-16** ప్రకృతి విపత్తుల నిర్వహణకు రక్షణ సామాగ్రిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తహసీల్దార్లకు అందజేశారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, విపత్తులో రక్షణకు ఉపయోగించే సామాగ్రిని తహసీల్దార్లకు అందజేస్తు, ఇట్టి సామాగ్రిని భద్రపరిచి, విపత్తు సమయంలో వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తహశీల్దార్లు రాంప్రసాద్, అరుణ, శ్వేత, కలెక్టరేట్ పర్యవేక్షకులు శర్మ, అధికారులు, తదితరులు ఉన్నారు.

# శ్రీ సాయి మందిరంలో ఘనంగా ఉట్ల వేడుక...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 16,** భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా ఉట్లు కొట్టే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు మరియు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు



# పలువురిని పరామర్శించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు






**సీ కె న్యూస్ చింతకాని ప్రతినిధి.జి పిచ్చయ్య** :మొదటిగా జగన్నాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ ఆలస్యం నాగయ్య ని పరామర్శించడం జరిగింది

అనంతరం నరసింహాపురం గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ లోయ మల్లికార్జున రావు ని పరామర్శించడం జరిగింది

అనంతరం నేరడ గ్రామంలో చింతకాని పిఎస్సి డైరెక్టర్ నన్నక కోటయ్య ని పరామర్శించడం జరిగింది

అనంతరం కోమట్ల గూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ వేముల నర్సయ్యను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావు జిల్లా రైతు నాయకులు మంకెన రమేష్ గారు మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు మాజీ ఎంపీపీ రత్నాకర్ గారుమండల యూత్ నాయకులు పిన్నెల్లి శీను గారు సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు కన్నబోయిన కుటుంబరావు మాజీ సర్పంచ్ సురేష్ మాజీ ఎంపీటీసీ భగవాన్ మాజీ సర్పంచ్ కొండలు సీనియర్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ మాజీ సర్పంచ్ సిలార్ మాజీ సర్పంచ్ వేముల నరసయ్య నాయకులు %అ%కొండలు ఉపేంద్ర సీతారాం రెడ్డి వెంకట శీను అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వం ప్రకటించిన విధంగా విద్యా వలంటీర్లను నియమించాలి

- ఖాళీగా ఉన్న ఎస్జిటి స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కు నోటిఫికేషన్ ఇవ్వాలి
- ఎన్.బి.ఎం.ఐ జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ డిమాండ్




సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వలంటీర్లను నియమించాల్సిన అవసరముంది. విద్యా ప్రమాణాలు పెరిగితేనే ప్రభుత్వ పాఠశాల లకు ఆదరణ పెరుగుతుందని కీసరలోని స్థానిక ఎన్ బి ఎమ్ ఐ కార్యాలయంలో మీడియా సమావేశంలో రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సదుపాయాలు కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం చేకూరే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా పాఠశాలల పున: ప్రారంభించే నాటికి విద్యా వలంటీర్లను నియమిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. గతంలో పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చేందుకు అర్హత కలిగిన వారిని విద్యా వలంటీర్లుగా నియమించిన విషయం తెలిసిందే. కొత్త ప్రభుత్వం మళ్లీ విద్యా వలంటీర్లను నియమిస్తామని ప్రకటించడంతో పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరుతుందని భావిస్తు న్నారు. అయితే ఈ విషయమై ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత రా లేదు. పదోన్నతుల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీ అయిన ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ తదితర పోస్టులు భర్తీ చేసే వరకు విద్యా వలంటీర్లను నియమించాలని ప్రభుత్వాన్ని రవి రాజ్ రాథోడ్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా పాఠశాల స్థాయి జోనల్ క్రీడలు ప్రారంభం.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 16, జోనల్ క్రీడలను ప్రారంభించిన భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం కేంద్రంగా భద్రాచలం దుమ్ముగూడెం మరియు చర్ల మండలాల పాఠశాల స్థాయి జోనల్ క్రీడలు మంగళవారం, బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలం వారి సారథ్యంలో నిర్వహించారు. జోనల్ క్రీడలను భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. ప్రారంభ సమావేశానికి సభాధ్యక్షులు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు మండల విద్యాశాఖ అధికారి అయిన రమ ప్రారంభోపన్యాసం చేశారు. జోనల్ క్రీడలు భద్రాచలంలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా విచ్చేయడం ఆనందకరమని తెలియజేశారు. భద్రాచలంలో జరిగే ప్రతి విద్యాపరమైన విషయాలలో శాసనసభ్యులు డాక్టర్ తెల్ల వెంకట్రావు సహకారం మరువలేనిదని వారికి హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని, ఆటల పట్ల మక్కువ పెంచుకోవడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థులు శారీరక మరియు మానసిక ఉల్లాసాన్ని పొందుతారని, క్రమశిక్షణ అలవడుతుందని చిన్ననాటి నుండే క్రీడలు పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. పాఠశాల విద్యలో క్రీడలకు బడ్జెట్ ప్రవేశపెట్టే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బోళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు మండల మరియు జోనల్ స్థాయి క్రీడల్లో పాల్గొనడం ద్వారా క్రీడా స్ఫూర్తిని పొందుతారని క్రీడల్లో విజయం సాధించి ఉన్నత స్థితిలోకి వెళ్ళినట్లయితే భవిష్య జీవితం అద్భుతంగా ఉంటుందని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రకమైన జోనల్ గేమ్స్ నిర్వహించడం వల్ల విద్యార్థుల పట్ల స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడుతుందని, క్రమశిక్షణతో పట్టుదలతో విజయం సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జగదీష్ కాలనీ రాజా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల మానసిక మరియు శారీరక ఎదుగుదలకు క్రీడలు స్ఫూర్తినిస్తాయని తెలియజేశారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో పి డి లు సుజాత, రమేష్, రాంబాబు, పామర్తి శ్రీను, ఉపాధ్యాయులు రాంబాబు గారు, రజిని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం..

**ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో జర్నలిస్టు పాత్ర మరువలేనిది..**

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.జి పిచ్చయ్య:మధిర నియోజకవర్గ కేంద్రంలో నూతన ఏర్పాటైన మధిర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల నూతన ప్రెస్ క్లబ్ ను ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈరోజు మధిరలో ఓ ప్రైవేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సన్మాన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనకపుడి శ్రీను మాదిగ మాట్లాడుతూ సమాజంలోని జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని ఎక్కడ ఏ మారుమూల ప్రాంతంలో చిన్న విషయం జరిగిన వెంటనే క్షణాల్లో ప్రజల ముందుకు తీసుకు వచ్చేది జర్నలిస్టులేనని అదేవిధంగా అనేక ఉద్యమాలకు ప్రభుత్వాల మార్పుకు ప్రభుత్వాల ఏర్పాటుకు ప్రజా సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు పాత్ర కీలకం మారిందని వారి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఉద్యమ పోరాటాన్ని ఉవ్వెత్తిన ఎగిసి పడేలా ప్రపంచానికి జర్నలిస్టులు చూపించారని అందువలనే ఎమ్మార్పీఎస్ న్యాయమైన హక్కులను సాధించుకోగలిగిందని వారు సందర్భంగా పేర్కొన్నారు. మధిరలో నూతనంగా ఏర్పడిన మధిర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ కి ఎల్లప్పుడూ ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులుఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, జిల్లా ఎమ్మెస్ పి నాయకులు కనకపుడి శ్రీను మాదిగ, మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేకుల రాజా మాదిగ, మండల కార్యదర్శి ఆంజనేయులు మాదిగ, మండల ఎం ఎస్ పి అధ్యక్షులు, ఇర్మియ మాదిగ, మండల సీనియర్ నాయకులు పార్షపు ఏనుక మాదిగ, రాయవరపు దేవదాస్ మాదిగ రాజరత్నం మాదిగ, కనకపుడి వెంకన్న మాదిగ, ఎమ్మెస్ మండల నాయకులు కూరపాటి సురేష్ మాదిగ వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ ఎం ఎస్ పి నాయకులు ఎస్.కె రంజాన్ , గుమ్మడి రామారావు, ఎండి జమీర్ ,ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జివి అరుణ్ కోశాధికారులు కాకరపర్తి శ్రీనివాసరావు ఎడవల్లి శ్రీధర్ ప్రచార కార్యదర్శి అర్జున్ సహాయ కార్యదర్శులు చల్లా నరసింహారెడ్డి, సుధీర్, వాసు, చారు గుండ్ల నరసింహమూర్తి బాణాల శంకరాచారి కార్యవర్గ సభ్యులు ఆదూరి విజయ్, మోహన్ రావు, విజయ భాస్కర్, పవన్ ప్రభాకర్, క్రిస్టఫర్ ,బట్ట గోవిందరాజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# KCR తెలంగాణ కు శ్రీరామ రక్ష





- రానున్నది %దీ=హా% ప్రభుత్వం
- రైతులకు యూరియా, ఎరువులు అందించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర విఫలమయ్యింది.

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య :రైతులకు ఎరువులు అందించడం కోసం దృష్టి సారించకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసులు, ప్రశ్నించిన విలేకరులపై కేసులు పెట్టడం కాంగ్రెస్ పార్టీ అసమర్థత రాజకీయానికి నిదర్శనం

చింతకాని, మండలం కోమట్ల గూడెం గ్రామంలో ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా మరియు ఎరువుల అందించడంలో గోరాతి గోరంగా విఫలమైందని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల తీవ్ర అసహనం, పట్టలేని కోపంతో ఉన్నారని కెసిఆర్ గారు పరిపాలన దక్షతతో 10 సంవత్సరాలలో ఏనాడు ఎరువుల కోసం ఎంత ఇబ్బంది పడలేదని కాంగ్రెస్ వస్తే చెప్పు లైన్లో పెట్టి ఎరువులు తీసుకునే పరిస్థితి వస్తుందని కేసీఆర్ గ చెప్పిన తొందరపడి మోసపోయాము కోసపడుతున్నామని రైతుల ఆవేదన చెందుతున్నారు, ఈ సమస్యల్ని పరిష్కరించడం మీద దృష్టి పెట్టకుండా అక్రమ కేసులు, బెదిరించి ఎవరిని పార్టీలో చేర్పించుకుందామా, విలేకరులపై అక్రమ కేసులు లాంటి చేతగాని దిగజారుడు రాజకీయం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని అన్నారు.

ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావు జిల్లా రైతు నాయకులు మంకెన రమేష్ గారు మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు మాజీ ఎంపీపీ రత్నాకర్ మండల యూత్ నాయకులు పిన్నెల్లి శీను సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు కన్నబోయిన కుటుంబరావు మాజీ సర్పంచ్ సురేష్ మాజీ ఎంపిటీసీ భగవాన్ గారు మాజీ సర్పంచ్ కొండలు సీనియర్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ మాజీ సర్పంచ్ సిలార్ మాజీ సర్పంచ్ వేముల నరసయ్య నాయకులు శీను కొండలు ఉపేంద్ర సీతారాం రెడ్డి వెంకట శీను అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# అట్టహాసంగా ప్రారంభమైన 69వ ఎస్ జి ఎఫ్ క్రికెట్ సెలక్షన్స్

- క్రీడలు మానసిక ఉత్సాహంతో పాటు శారీరిక దృఢత్వానికి కూడా పెంచుతాయి
- జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి




సికే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్

ఉమ్మడి శామీర్ పేట్ 69 వ ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి క్రికెట్ సెలక్షన్స్ మంగళవారం బొమ్మరాసి పేట్ లోని శాంతినికేతన్ విద్యాలయ పాఠశాలలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. శామీర్ పేట్ మరియు. మూడుచింతలపల్లిలోనిప్రభుత్వ,ప్రైవేటుపాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎదుగుదలకు దోహదం చేస్తాయని, కేవలం చదువులకు మాత్రమే ప్రాముఖ్యతనిస్తూ క్రీడలను మొబైల్ ఫోన్లకు పరిమితం చేస్తున్నారని, దీనివల్ల నేటి యువత ఒత్తిడిని తట్టుకోలేక పోతున్నారని ఆయన అన్నారు. ప్రతి పాఠశాల క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గెలుపోటములు అనేవి సహజమని,ఓటమికి కృంగిపోకుండా విజయం దిశగా పోరాడి గెలుపు తీరాలకుచేరాలని. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన సూచించారు. ఎస్ జి ఎఫ్ జోనల్ క్రీడల కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లా స్థాయి అండర్ – 17 విభాగంలో మొదటి స్థానంలో నిలిచామని అదే వరవడిని కొనసాగిస్తూ ఈ సంవత్సరం కూడా అదే ఫలితం పునరావృత్తం అయ్యేలాగా అండర్ – 17, అండర్ –14 విభాగాలలో ప్రతి ఒక్క క్రీడాకారుడు కష్టపడాలని అన్నారు. ఈ సెలక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను త్వరలో జరగబోయే మేడ్చల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ విద్యాలయ ప్రిన్సిపల్ దీపక్ రతన్, వ్యాయామ ఉపాధ్యాయులు మదన్ మోహన్ రెడ్డి,నరేష్, రాజశేఖర్,పి నరేష్,క్రికెట్ కోచ్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో ఆదర్శం గా అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),సెప్టెంబర్ 16, మానవ సేవే మాధవ సేవ అనే నినాదాన్ని కర్తవ్యంగా తీసుకుని సమాజంలో పేద ప్రజలకు అండగా నిలుస్తూ వస్తున్న అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు పల్లెర్ల చంద్రశేఖర్, తేలుకుంట్ల రజనీకాంత్ మాట్లాడుతూ

2009లో సమాజంలో పదిమందికి మంచి చేయాలనే సంకల్పంతో కొంతమంది స్నేహితులతో కలిసి యెలుగూరి నగేష్ కుమార్, పాబోలు మణికిరణ్, నరేంద్రుల అభిలాష్, అనంతుల రాంబాబు, వనం కృష్ణమోహన్, కలవల ప్రవీణ్, సముద్రాల రత్నాకర్, గౌరిశెట్టి నగేష్, దివ్వెల రమేష్ తదితర యువకులు కలిసి ఈ ట్రస్ట్ను స్థాపించామన్నారు. అప్పటినుంచి విద్యార్థులకు పుస్తకాలు, ల్యాప్టాప్లు, కాలేజీ ఫీజులు, పేదవారికి వైద్య సహాయం అందిస్తూ ఈ సంస్థ కొనసాగుతుందన్నారు.

ఇటీవల ఇల్లందులోని స్టేషన్ బస్తీ ప్రాంతానికి చెందిన తల్లాడ మాధురి గొంతు ఇన్ఫెక్షన్తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆమె భర్త నాగేశ్వరరావు అతి తక్కువ ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నందున వైద్య ఖర్చులు భరించడం కష్టమైంది. ఈ పరిస్థితిని గమనించిన మంగళవారం అమ్మ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చి మాధురి వైద్య చికిత్స కోసం 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందించింది తెలిపారు.

ఇప్పటికే అనేక పేద కుటుంబాలకు అండగా నిలిచిన ఈ ట్రస్ట్ స్థానిక ప్రజల అభిమానాన్ని, ఆశీర్వాదాలను పొందుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని ట్రస్ట్ సభ్యులు సంకల్పించారని అన్నారు.

అలాగే ఈ సందర్భంలో పేద కుటుంబానికి చెందిన మాధురికి మెరుగైన వైద్యం అందించేందుకు ఇతర దాతలు కూడా సహాయం చేయాలని ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

మరి కొంతమంది దాతలు

ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, సంఘం సభ్యులు అమర్ గుప్తా, యెలుగూరి సతీష్, సంకా సత్య నాగేంద్ర శ్యామ్, నూనె వీరభద్రం తదితరులు ఆర్థిక సాయం అందించారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల నిమిత్తం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి వినతి పత్రం అందజేసిన. టీఎస్ యుటిఎఫ్ చింతకాని మండలం కమిటీ

సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి .జి పిచ్చయ్య :చింతకాని మండలంలో గల పలు పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులు 2023 మార్చి నుండి చేసిన అభివృద్ధి పనులు అప్పటి కలెక్టర్ గౌతమ్ ఆధ్వర్యంలో చాలావరకు వెంటనే పూర్తి చేయడం జరిగింది. కానీ బిల్లులు చెల్లింపు చేయడంలో..... 2 సంవత్సరాలు గడిచిన..... ఇప్పటికీ కూడా పూర్తిస్థాయిలో ఫైనల్ బిల్లులు చెల్లించలేదు........ కావున పూర్తిగా పనులు చేసిన పాఠశాలల యొక్క బిల్లులు కమిటీల ఎకౌంట్లో కి వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి వినతి పత్రం సమర్పించనైనది ఈ కార్యక్రమంలో తోటకూరి శ్రీనివాసరావు,ఉదారపు నాగేశ్వరావు ,బి ప్రీతంపాల్గొన్నారు



## నేడు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పర్యటన.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 16.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పీడియాతో మాట్లాడుతూ

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పర్యటణ వివరాలు. ఉదయం 9:30గం.లకు భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం. ఉదయం 10:00గం.లకు కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్బంగా జాతీయ పతాక ఆవిశ్కరణ కార్యక్రమంలో పాల్గోంటారు..

11:00గం.లకు భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో మెగా వైద్య శిబిరంలో పాల్గోంటారు.

12:00గం.లకు భువనగిరి మండలం బోల్లేపల్లి గ్రామంలో తెలంగణ సాయుద పోరాట యోదుడు మాజీ పార్లమెంట్ సభ్యులు రావి నారాయణ రెడ్డి గారి విగ్రహా ఆవిశ్కరణ కార్యక్రమంలో యంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి గారితో పాల్గోంటారు.

మధ్యాహ్నం 1:00గం.లకు వలిగొండ మండలం ఏదుల్లగూడెం గ్రామం (సంగెం బ్రిడ్జి) వద్ద కీ,శే,గూడూరు మోహన్ రెడ్డి గారి విగ్రహ ఆవిశ్కరణ కార్యక్రమంలో పాల్గోంటారు.. తదుపరి వివరాలు పర్యటణ అనంతరం తెలుపబడును

%మీూా ాటటఅఎవ%. విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గమనించవలసిందిగా కోరినారు.

## ఆ నాటి తెలంగాణ సాయుధ పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి.

- విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి కల్లూరి, రావులపల్లి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 16,** ఆ నాటి మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నేటి ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి అని ఆ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకొని బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించు కుందామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు, రావుల పల్లి రవి కుమార్ అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణా సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళ వారం స్థానిక డివిజన్ పార్టీ కార్యాలయంలో అరుణ పతాకాన్ని రవికుమార్ ఎగురవేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమములో వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జమీందారీ, దోపిడీ, అన్యాయాలపై పేద రైతులు, కూలీలు ఏకమై పోరాడిన మహత్తర ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటమని అన్నారు. బిజెపికి ఎలాంటి సంబంధం లేని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని కేంద్రంలోని మోడీ సర్కార్ హైజాక్ చేసేప్రయత్నాలు చేస్తోందని, ఈ పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్దళ్ లాంటి మతతత్వ సంస్థల పాత్ర శూన్యమని చెప్పారు. ప్రజా, కార్మిక, రైతాంగ, రైతు కూలీల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం నేడు జరుగుతున్న పోరాటాలకు తెలంగాణ సాయుధ పోరాటం దిక్చూచి అనీ, నాటి సాయుధ పోరాటాన్ని స్మరించుకుంటూ భవిష్యత్ తరాలకు చైతన్యం కలిగించటం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలుగా మన ముందున్న కర్తవ్యం అని తెలిపారు. ప్రపంచ చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలిచిన సాయుధ పోరాటాన్ని విలీన దినోత్సవంగా ఎందుకు జరపలేక పోతున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.ఆ పోరాటంలో సుమారు 4500 మంది అసువులు బాసారని, పదివేల ఎకరాల భూములు పేదలకు పంచారని అసువులు బాసిన అమరులకు నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. పోరాట చరిత్రని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అమరవీరుల స్మారక కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ, సాయుధ పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచేవిధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని అయన డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ కన్వీనర్ మారెడ్డి శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి కంభం మెట్టు శ్రీనివాస్, ఏపూరి వెంకటేశ్వర రావు ఎస్వీఎస్ నాయుడు గుంజా రామారావు, సీతారామ రాజు, చాడ శోభన్ కొక్కిరేణి అశోక్ నరపొంగు యేసు ఉమాదేవి కుమారి, నరేష్ నాయుడు, సూరిబాబు సంతోష్ కుమార్, కార్తీక్ అజయ్ పవన్ తదితరులు సత్తినేడు సాయిరాం సాయి శివ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు కొన్ని గిరిజన గ్రామాలు సందర్శించిన అధికారులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 16,**బూర్గంపాడు మండలం మోత పట్టి నగర్ సారపాక శ్రీరాంపురం ఎస్టి కాలనీ గ్రామ పంచాయతీల లో గిరిజన ఆదివాసీ గ్రామాలు చింతకుంట శ్రీరాంపురం ఎస్టీ కాలనీ గ్రామల ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కోసం భద్రాచలం ఐటిడిఏ పిఓ ఆదేశాల మేరకు కొన్ని శాఖల అధికారులు గ్రామాలు సందర్శించటం జరిగింది.



ఈ సందర్భంగా ఐటీడీఏ కొన్ని శాఖల అధికారులు మాట్లాడుతూ గ్రామ సభ్యులు అధికారుల సమక్షంలో ప్రధానంగా పలు ప్రతిపాదనలు ఐటీడీఏ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు 1.రోడ్డు సుమారు రెండు కిలోమీటర్లు,2. అంగన్వాడి, 3. ప్రాథమిక పాఠశాల, 4. మినీ సబ్ సెంటర్, 5 అంతర్గత రోడ్లు, 6. కరెంటు, 7. గోదావరి మంచినీళ్లు కావాలని ఆ గ్రామల ప్రజలు పైన తెలిపిన పనులు మంజూరు చేసి గిరిజనుల గ్రామాలు అభివృద్ధికి మంచినీటి వసతి రోడ్డు మార్గము విద్య వైద్యము అంగన్వాడీ మినీ ఆరోగ్య కేంద్రం, కొన్ని మౌలిక వసతులు మంజూరుకు గ్రామస్తులు ప్రతిపాదనలు చేశారు.

ఆ గ్రామాల కు సరైన సదుపాయలు లేక నానా అవస్తలు,పడుతున్నారు,ఆదివాసీలకు త్రాగు నీరు, రోడ్డు కరెంటు ప్రాథమిక పాఠశాల అంగన్వాడి పలు మౌలిక వసతులు గ్రామాలకి కావాలని అన్నారు, చింతకుంట గ్రామంలో సుమారు 37 కుటుంబాలు, 148 మంది, శ్రీరాంపురం ఎస్టి కాలనీ లో సుమారు 67 కుటుంబాలు 300 మంది ఉంటారని, ఈ ప్రతిపాదనలు అన్ని కూడా ఐటీడీఏ పిఓ కి రిపోర్టు రాసి ఇస్తామని ఈ సందర్భంగా అన్నారు.

ఆ గ్రామాల ప్రజలు మాట్లాడుతూ ఐటీడీఏ కూతవేటు దూరంలో ఉంది గోదావరి నది నీళ్లు ఇస్తారని రోడ్డు, కరెంటు, అంగనవాడి స్కూలు, ప్రాథమిక పాఠశాల, మౌలిక వసతులు కల్పిస్తారని ఆశతో ఎదురుచూస్తున్నామన్నారు.

ఈ ఆదివాసి గ్రామాల గిరిజనుల కష్టాలు తీరుస్తారని ఐటీడీఏ అధికారి అధికార పార్టీ నాయకుల కు పలు విధాల విన్నవించుకుంటున్న చింతకుంట శ్రీరాంపురం ఎస్టీ కాలనీ గ్రామల గిరిజనులు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారి టి మధుకర్ డి వై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఐటీడీఏ ఏ ఈ ప్రసాద్, మోతే పట్టి నగర్ అంగన్వాడి టీచర్, అరుణ, పలు శాఖల అధికారులు గిరిజన గ్రామాల ప్రజలు పాల్గొన్నారు...

# ఓజోన్ కవచం-భూమికి రక్షణం.....!

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మ
- డిగ్రీ కళాశాలలో ఘనంగా ఓజోన్ దినోత్సవం...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 16,**



ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కాలేజీలో సృజనాత్మకంగా జరుపుకున్న ఓజోన్ దినోత్సవం%ౌా% స్థానిక ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పాల్వంచలో ఓజోన్ డే ని ఎంతో సృజనాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జెమాధవి ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కళాశాల సైన్స్ విద్యార్థులు ఓజోన్ పొర ఏ విధంగా దెబ్బతింటుంది ఓజోన్ పొర దెబ్బతింటే కలిగేటువంటి నష్టాలు ఓజోన్ పొరను ఏ విధంగా రక్షించుకోవాలి అనే అంశం మీద అందరికీ అర్థమయ్యే విధంగా నాటిక రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..ఓజోన్ పొర మన భూమి మీద జీవనానికి సహజ కవచం లాంటిదని ఇది సూర్యుని నుంచి వచ్చే హానికర అల్ట్రావయలెట్ కిరణాలను ఆపి మన ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుతుందని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జె మాధవి మాట్లాడుతూ.. ఇటీవలి దశాబ్దాల్లో మానవ చర్యల వలన ముఖ్యంగా రసాయన కాలుష్యం, సిఎఫ్‌సి గ్యాస్‌ల వినియోగం వలన ఓజోన్ పొరలో రంధ్రాలు ఏర్పడుతున్నాయని ఇది చర్మ క్యాన్సర్, కంటి సమస్యలు, పంట ఉత్పత్తి తగ్గడం వంటి సమస్యలకు దారితీస్తుందని పేర్కొన్నారు. మరొక రసాయన శాస్త్ర లెక్చరర్ వకుల మాట్లాడుతూ.. మనలో ప్రతి ఒక్కరూ చిన్న చిన్న చర్యలతో సహజ వాతావరణాన్ని రక్షించాలని దీనిలో భాగంగా ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి, వృక్షారోపణ చేయాలి,శుద్ధమైన ఇంధన వనరులను ఉపయోగించాలి, పునర్వినియోగం అలవాటు చేసుకోవాలి అని ఆమె ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా కళాశాలలోనే విద్యార్థిల కు వక్రత్వ చిత్రలేఖనం మరియు ఎస్సే రైటింగ్ కాంపిటీషన్స్ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వరప్రసాద్ కామేశ్వరరావు కొండలరావు నియాజ్ పర్వీన్ పారెల్లి శ్రీనివాస్ శెట్టి స్వరూప రాణి పొట్లపువ్వు శ్రీనివాస్ కోటగిరి రాంబాబు బాబ్జి విమల దీపిక సౌమ్య కరీమా రమేష్ ధర్మారావు పవన్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 16,**హత్య కేసులో నిందితునికి 10 సంవత్సరముల జైలు శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.. కృతవరం గాజులు రామ్ బస్తికి చెందిన బడికెల నరేష్ ఫిర్యాదు ప్రకారం కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ టెంపుల్ ఏరియాలో 24.10.2022 తేదీన రాత్రి 7.50 గంటలకు బడికెల సంతోష్ కుమార్ ( బాబీ ) అనే వ్యక్తి ఆర్కే సూపర్ మార్కెట్ పక్కన గల రాకేష్ పాండ్ షాపు వద్ద సిగరెట్ ప్యాకెట్ తీసుకున్నాడని పాన్ షాప్ లో రాకేష్ డబ్బులు ఇవ్వకుండా రాజేష్ తో కూడా రాకేష్ తో గొడవ పడుతుండగా సాయి కుమార్ సంతోష్ కుమార్ ను సీరియల్ డబ్బ్యా ఇవ్వమని గట్టిగా మందలించగా నువ్వు ఏందిరా నాకు చెప్పేది, నా ఇష్టం వాడికి డబ్బులు ఇవ్వను అంటూ సాయికుమార్ సంతోష్ కుమార్ మెడ మీద గట్టిగా కొట్టగా సాయి కుమార్ నన్నే కొడ తావా నిన్ను ఇప్పుడే చంపేస్తా అంటూ సంతోష్ కుమార్ ను నెట్టగా పాన్ షాప్ ప్రక్కనున్న రోడ్డు మీద పడిపోగా పక్కనే ఒక సిమెంటు ఇటుక తీసుకొని తలమీద బలంగా రక్తం కారు చుండగా సాయికుమార్ చనిపోయినాడు అనుకొని సాయి కుమార్ పారిపోయినాడు అని వెంటనే స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయినాడు అని ఫిర్యాదు ఇవ్వగా, పల్లం సాయికుమార్ ( జగడం ) సాయి తండ్రి బాబురావు, 21 సంవత్సరాలు గాజుల రాజాం బస్తీ, కొత్తగూడెం దాడి చేసి హత్య చేసిన ఘటనలో ఫిర్యాదు అందుకున్న కొత్తగూడెం త్రీ టౌన్ అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.అబ్బయ్య కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు .కోర్టులో 15 మంది సాక్షులను విచారించారు. ఇరుపక్షాల వాదోపవాదాలు విని పల్లెం సాయికుమార్ ( జగడం ) సాయి పై నేరం రోజు కాగా, 10 సంవత్సరాల కఠిన కారగార శిక్ష, ఒక వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు..అనంతరం ప్రస్తుత కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఇట్టి కేసు విచారణను ముందుకు సాగించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి లక్ష్మీ ప్రాసిక్యూషన్ నిర్వహించగా, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు ( కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ) కోర్టు పిసి. హేమీ లాల్ లు సహకరించారు.




# జి.ఒ 64 అమలు నిలిపివేయాలి

**గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్స్ కు పాత పద్ధతిలోనే జిల్లాకలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలుచెల్లించాలి**

**ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్**

**తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్**

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్ (** మంగళవారం టేకులపల్లి మండల పరిధిలో కోయగూడెం ఆశ్రమ పాఠశాల వర్కర్లు చేస్తున్న రిలే దీక్ష 5వ రోజు చేరుకున్న సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్ ) రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్,

తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ సంపూర్ణ మద్దతు తెలిపి, మాట్లాడుతూ..

వర్కర్లకు ఇప్పుడు చెల్లిస్తున్న విదంగానే జిల్లా కలెక్టర్ కనీస వేతనాల సర్క్యులర్ (గెజిట్) ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలి, గతంలో టి ఆర్ యస్ ప్రభుత్వం కాలంలో 2021 జూన్ 15 న ఆర్థిక శాఖ విడుదల చేసిన

జి.ఒ 64 ను అమలు చేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేసారని, దీని ఫలితంగా వర్కర్ల వేతనాలు బాగా తగ్గుతున్నాయని,జి.ఓ.64 నిలిపివేయాలని ఆయన కోరారు. అదేవిధంగా 212 జి.ఒ ను సవరించి 2014 నాటికి 5 సంవత్సరాల సర్వీస్ వున్న వారందరిని పర్మి నెంట్ చేస్తూ, మిగిలిన వర్కర్లకి టైంస్కేల్ ఇవ్వాలి జీఓ నెం.64తో భారీగా వేతనాలు తగ్గిపోయి కార్మికుల జీవితాలు బారంగా మారాయి .పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచవలసిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా 2021లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెం.64ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయటం వలన కార్మికుల వేతనాలు నెలకు రూ 4 వేల నుండి 16 వేలవరకు తగ్గుతున్నాయి,ఈ పద్ధతి సరి కాదు,ఔట్సోర్సింగ్ విదానం రద్దు ,పెండింగ్ వేతనాలు చెల్లించుటకు ట్రేజరీలకు తగు ఆదేశాలు ఇవ్వాలి గత సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలి,కొత్త మెనూ వల్ల పెరిగిన పనిభారానికి అనుకుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలి, పూర్తికాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలి, మరణించిన కార్మికుల కుటుంబసభ్యులను డైలీవేజ్ వర్కర్లుగా నియమించాలి,విధ్యార్థులతో పాటు కార్మికులకు కూడా 2 జతల యూనిఫాం మరియు ఐడి కార్డులు ,




12 నెలలకు వేతనాలు (దసరా సెలవులు, సంక్రాంతి, వేసవి సెలవులకు కూడా) చెల్లించాలి,10 లక్షల ప్రమాద భీమా కల్పించాలి,రిటైర్మెంట్ బెన్ఫిట్ రూ? 5 లక్షలు ఇవ్వాలని,మట్టి ఖర్చులకు రూ 50 వేలు ,వేతనంతోకూడిన వారాంతపు సెలవులు అమలు చేయాలని కొరారు.వెంటనే ప్రభుత్వం వీరి తో చర్చలు జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు తోటకూరి సతీష్, భూక్య లక్ష్మణ, మెంతెన కొండలరావు,కార్మికులు నాగులు, వెంకట్రాం, ఎర్రమ్మ, ధన లక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# రప్పా.. రప్పా - గొడ్డలి బ్యాచ్: ఎంత పాపులర్ అంటే!

ఏపీ ప్రతిపక్షం వైసీపీకి ఎప్పటికప్పుడు చిక్కులు వస్తూనే ఉన్నాయి. ఒకటి వదిలితే.. మరొకటి పట్టుకుని ఆ పార్టీని ఇబ్బంది పెడుతూనే ఉంది. గత ఎన్నికల సమయంలో వివేకానందరెడ్డి హత్య కేసు ఇరకాటంలో పెట్టింది. దీనిపై పెద్ద ఎత్తున యాగీ జరిగిన విషయం తెలిసిందే. సొంత చెల్లే వివేకా హత్యపై రాష్ట్రమంతా పర్యటించి.. అన్న ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేసిందన్న చర్చ కూడా సాగింది. తాజాగా.. ఇప్పుడు మరో రూపంలో పార్టీపై మరకలు పడుతున్నాయి. ఇవి ప్రజల్లోకి జోరుగా వెళ్లాయి.

ప్రస్తుతం ప్రజల్లో ఏది ఎక్కువగా ప్రభావితం చూపుతుందో.. అదే రాజకీయంగా వాడుకునేందుకు ప్రత్యర్థి పార్టీలు ప్రయత్నిస్తాయన్న విషయం తెలిసిందే. ఇలానే.. తాజాగా రెండు కీలక విషయాలు వైసీపీ గురించి గ్రామీణ స్థాయిలోనూ చర్చించుకుంటున్నారు. ఆ విషయాలనే ప్రధాన ప్రత్యర్థులు తమకు అనుకూల ఆయుధాలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది కనుక ప్రజల మధ్య చేరితే.. నిరంతరం .. ఆ విషయాలే గుర్తుకు వస్తే.. వచ్చే ఎన్నికల నాటికి వైసీపీ పరిస్థితి భయంకరంగా మారుతుందన్న చర్చ ఉంది.

**ఇవీ రెండు కీలక విషయాలు..**

1) రప్పా.. రప్పా: రప్పా.. రప్పా.. నరుకుతా.. అనేది పుష్ప - 2 డైలాగ్. కానీ, ఆ సినిమాలో ఈ డైలాగ్ ఎంత వరకు హిట్ కొట్టిందో చెప్పలేం కానీ.. వైసీపీ నాయకులు.. జగన్ గుంటూరు పర్యటన సమయంలో ఏర్పా టు చేసిన ఈ రప్పా.. రప్పా.. బ్యానర్ మాత్రం భారీ ఎత్తున పాపులర్ అయింది. దీంతో ఈ డైలాగ్.. గ్రామీణ స్థాయి వరకు నానుడిగా మారింది. ఎవరైనా వైసీపీ నాయకులు గతంలో ప్రజలను కలుసుకునేందుకు వెళ్తే.. స్థానికులు వారిని వైసీపీ నేతలు అనే వారు. లేకపోతే.. జగన్ పార్టీ వాళ్లు అని పిలిచేవారు. కానీ, ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. గ్రామీణ స్థాయిలో వైసీపీ, జగన్ పార్టీల బదులు.. - రప్పా.. రప్పా.. పార్టీ%-% అనే పేరు అలవోకగా అనేస్తున్నారు.

2) గొడ్డలి బ్యాచ్: అదేవిధంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలను కూడా గొడ్డలి బ్యాచ్ అనే మాట వినిపిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిస్తే.. వైసీపీ నేతలను గొడ్డలి బ్యాచ్ అనే సంబోధిస్తున్నారు. ఇదే ప్రజల్లోకి కూడా చేరింది. వివేకానందరెడ్డిని గొడ్డలితో నరికారన్న వాదన ఉన్న నేపథ్యంలో ఆ గొడ్డలి పేరును కొందరు టీడీపీ నాయకులు ప్రచారంలోకి తీసుకువచ్చారు. ఇప్పుడు అదే నానుడి అయింది.. వైసీపీ గురించి చర్చిస్తే.. రప్పా రప్పా.. పార్టీ అని, నాయకుల గురించి చర్చిస్తే.. గొడ్డలి బ్యాచ్ అని వ్యాఖ్యానిస్తున్నారు. దీనిపైనే ఇప్పుడు వైసీపీ అంతర్మథనం చెందుతోంది.

# ఆయుష్షు మూలం మనసులోనే



దీర్ఘాయువు రహస్యం మనసులోనే దాగుందా? 115 ఏళ్ల వయసుతో ప్రపంచంలోనే అతి ఎక్కువకాలం జీవించి ఉన్న మహిళగా రికార్డు సృష్టించిన ఎథెల్ కేటర్‌హ్యామ్ ఇదే సూచిస్తున్నారు. వాదించక పోవటం.. ఎదుటివారు చెప్పింది విన్నా నచ్చింది చేయటమే తన దీర్ఘాయువు సూత్రమన్నది ఆమె నమ్మకం. ఇది మామూలు విషయంగా అనిపించినా ఇందులో ప్రశాంతత, ఆత్మ గౌరవం ధ్వనిస్తుండటం గమనార్హం. భావోద్వేగాల అదుపుతోనే ఇది సాధ్యం. దీనికీ దీర్ఘాయుష్షుకూ సంబంధం ఉంటుండటం మరింత విశేషం.

శారీరకంగా జబ్బులు లేకపోవటమే కాదు. మానసికంగానూ బాగుంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్టు. అప్పుడే చురుకుగా, హాయిగా జీవితాన్ని ఆస్వాదించగలం. కుటుంబ, సామాజిక సంబంధాలతో ఉన్నతిని సాధించగలం. ఇక్కడే భావోద్వేగాలను అదుపులో పెట్టుకునే నైపుణ్యం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. రోజూ మనకు ఎన్నో భావాలు కలుగుతుంటాయి. అవి అంతటితోనే ఆగిపోవు. ఉద్వేగాలనూ కలిగిస్తాయి. అన్నిసార్లూ ఇవి సానుకూలంగానే ఉండకపోవచ్చు. ప్రతికూల భావోద్వేగాలూ మనసును అతలాకుతలం చేస్తుండొచ్చు. ఉదాహరణకు- పరీక్షలో ఫెయిల్ అయ్యారనుకోండి. లేదూ కోరుకున్న ఉద్యోగం దొరక లేదనుకోండి. మనసంతా విచారంతో నిండిపోతుంది. కొందరు దీన్ని తేలికగా తీసుకోవచ్చు. అంతటితోనే ముగింపు పలకొచ్చు. కొందరు విపరీతంగా స్పందించొచ్చు. నిరాశా నిస్పృహలకు లోనుకావొచ్చు. ఇలాంటి ప్రతికూల భావాలను, వీటికి స్పందించే తీరును సమన్వయం చేసుకోవటమే భావోద్వేగ నైపుణ్యం. అంటే భావాలను అర్థం చేసుకొని, వాటిని సమర్థంగా అదుపులో ఉంచుకోవటమన్నమాట. స్వీయ చైతన్యం కలిగుండటం, జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కొనే సామర్థ్యమూ దీనిలోని భాగమే. ఇది మానసిక ఆరోగ్యం మీదే కాదు, శారీరక ఆరోగ్యం మీదా ప్రభావం చూపుతుంది.

**ఆయుర్దాయానికి దన్ను ఇలా..**

మనం ఆయుష్షును చాలావరకూ శారీరక ఆరోగ్యంతోనే ముడిపెట్టి చూస్తుంటాం. కానీ మానసిక ఆరోగ్యమూ గణనీయ పాత్ర పోషిస్తుంది. మానసికంగా బాగున్నవారు మరింత ఎక్కువ కాలం.. హాయిగా జీవించే అవకాశమున్నట్టు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఇందులో భావోద్వేగాలను అదుపులో పెట్టుకునే నైపుణ్యం అడుగడుగునా సాయం చేస్తుంది. ఇంతకీ ఇదెలా ఆయుష్షును పెంచుతుంది?

**ఒత్తిడి దూరం:** భావోద్వేగాల అదుపుతో కార్టిజోల్ వంటి ఒత్తిడి హార్మోన్ల మోతాదులు, ప్రభావాలు తగ్గుతాయి. ఫలితంగా కుంగుబాటు, ఆందోళన, భయాల వంటివీ తగ్గుముఖం పడతాయి. ఇది గుండె, మెదడు వంటి కీలక అవయవాలకూ మేలు చేస్తుంది. తరచూ కుంగుబాటు వంటి వాటికి గురయ్యేవారికి గుండెపోటు, పక్షవాతం ముప్పులు 6 రెట్లు ఎక్కువ. భావోద్వేగాల అదుపుతో వీటి ముప్పు తగ్గుతుంది. పరోక్షంగా ఆయుర్దాయమూ పెరుగుతుంది.

**రోగనిరోధక బలం:** మానసిక దృఢత్వంతో రోగనిరోధక వ్యవస్థ కూడా మెరుగవుతుంది. వీరిలో యాంటీబాడీలను తయారుచేసే టి కణాల వంటివి చురుకుగా పనిచేస్తాయి. అందువల్ల బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్ల ముప్పు తక్కువ. ఇన్‌ఫెక్షన్లు దాడిచేసినా సమర్థంగా ఎదుర్కోగలుగుతారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నవారు జబ్బుల నుంచి 1.14 రెట్లు ఎక్కువ వేగంగా కోలుకుంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

**వాపు ప్రక్రియ తగ్గుముఖం:** కణ అంతర్గత వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) తగ్గటం మరో ముఖ్య విషయం. దీంతో మధుమేహం, అల్జీమర్స్, క్యాన్సర్ల వంటి జబ్బులు వచ్చే అవకాశమూ తగ్గుతుంది.

**జీవనశైలి:** మానసికంగా బాగున్నవారు వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం వంటి మంచి జీవనశైలిని పాటిస్తుంటారు. ఇది మొత్తంగా ఆరోగ్యాన్నీ మెరుగు పరుస్తుంది.

**సర్దుబాటు సామర్థ్యం:** భావోద్వేగ నైపుణ్యం మూలంగా ఇతరులతో సర్దుకుపోయే స్వభావమూ మెరుగవుతుంది. దీంతో ఇంటా బయటా కలివిడితనం ఇనుమడిస్తుంది. కుటుంబ, స్నేహ సంబంధాలూ పెరుగుతాయి. ఉద్యోగ, వృత్తి, వ్యాపారాల్లో రాణించటంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తారు. ఇవి మరింత మానసిక దృఢత్వానికీ తోడ్పడతాయి. ఇలా ఇదొక సానుకూల వలయంగా ప్రయోజనం కలిగిస్తుందన్నమాట.

**భావోద్వేగ నైపుణ్యాన్ని సాధించేదెలా?**

**అవగాహన:** భావోద్వేగాలను గుర్తించటం, అర్థం చేసుకోవటం చాలా ముఖ్యం. అప్పుడే వీటిని అదుపులో ఉంచుకోవటానికి, పైచేయి సాధించటానికి మార్గం సుగమమవుతుంది. ఉదాహరణకు- ఇంతకుముందు ఎవరి మీదైనా కోపాన్ని ప్రదర్శించినప్పుడు ఎలాంటి అనుభవం ఎదురైంది? వాళ్లు ఎలా బాధపడ్డారు? తమకు ఎంత క్షోభ కలిగింది? అనేవి అవగతమైతే ముందు భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవటానికి వీలుంటుంది.

**దయ, కరుణ:** మన చేతుల్లో లేనివాటికి చింతిస్తే ప్రయోజనం లేదు. దీంతో భావోద్వేగాలు అదుపు తప్పుతాయి. కాబట్టి తమను తాము దయతో చూసుకోవటం, బలాలు, బలహీనతలను గుర్తించటం.. తమను తాము క్షమించుకోవటం సాధన చేయాలి.

**అన్యోన్య అనుబంధాలు:** ఇవి ఒడుదొడుకుల్లో తమకు ఒకరు తోడున్నారనే భరోసా ఇస్తాయి. ధైర్యంగా ముందుకు సాగేలా ప్రోత్సహిస్తాయి. మానసిక సమతుల్యత చేకూరుస్తాయి. భావోద్వేగాలను నియంత్రించుకునే సామర్థ్యమూ అబ్బుతుంది.

**లక్ష్య సాధన:** జీవితంలో ఏదో ఒక ఆశయం, లక్ష్యం పెట్టుకోవటం.. దాన్ని సాధించటానికి ప్రయత్నిస్తుంటే తృప్తి కలుగుతుంది. పెద్ద పెద్ద లక్ష్యాలే కానక్కర్లేదు. చిన్నవైనా సరే. వీటిని క్రమంగా సాధిస్తుంటే ఆత్మ విశ్వాసం, నిబ్బరం ఇనుమడిస్తాయి.

**ధ్యానం:** గాఢంగా, లయబద్ధంగా శ్వాస తీసుకుంటూ చేసే ప్రాణాయామం, మనసు మీద దృష్టిని నిలిపే ధ్యానం ఎంతో మేలు చేస్తాయి. ఇవి ప్రతికూల ఆలోచనల నుంచి మనసును మళ్లించి సానుకూల భావాలు పెంపొందేలా చేస్తాయి.

**డైరీ రాయటం:** తాము ఎదుర్కొన్న ఘటనలను డైరీలో రాసుకుంటే ఎప్పుడెలా ప్రవర్తించామో అర్థం చేసుకోవటానికి తోడ్పడుతుంది. అసమంజసంగా స్పందించటాన్ని తెలుసుకోవటానికి, ముందు అలా ప్రవర్తించకుండా ఉండటానికి దోహదం చేస్తుంది.

**సృజనాత్మక కళలు:** సంగీతం, చిత్ర లేఖనం, చేత్తో బొమ్మలు చేయటం వంటి సృజనాత్మక కళలు మనసులోని భావాలను బయటకు వెల్లడించటానికి, భారం తగ్గటానికి తోడ్పడతాయి. ప్రతికూల భావోద్వేగాలు క్రమంగా సానుకూలంగా మారతాయి.

**సమయ పాలన:** పనులను ఆయా వేళల ప్రకారం చేయటం, సమయాన్ని సమర్థంగా వినియోగించుకోవటం మరో మంచి పద్ధతి. ఇది అనవసరంగా ఆదుర్దా పడకుండా, భావోద్వేగాలు గతి తప్పకుండా చూసుకోవటానికి తోడ్పడుతుంది.

**ఓపెన్ మైండ్:** అవతలివారి కోణాన్ని వినటం వల్ల అభిప్రాయ భేదాలను గుర్తించటానికి వీలవుతుంది. భావోద్వేగాలు అదుపు తప్పకుండా చూసుకోవచ్చు. ఎదుటి వ్యక్తికి కనీస గౌరవం ఇవ్వటం ద్వారా వ్యక్తిగత దూషణలకు దిగకుండా చూసుకోవచ్చు.

# ఆహార నిద్ర



నిద్రలేమి రకరకాల జబ్బులకు దారితీస్తుంది. అందువల్ల కంటి నిండా నిద్ర పట్టేలా చూసుకోవటం తప్పనిసరి. మరి మంచి నిద్ర కావాలంటే? ఆహార అలవాట్లను మార్చుకొని చూడండి. అవును, మన ఆహార అలవాట్లు.. తినే తిండిలోని పోషకాలు, కొవ్వులు, చక్కెర, పీచు వంటివన్నీ నిద్ర తీరుతెన్నుల్లో పాలు పంచుకుంటాయి మరి. కొందరు పడుకోగానే వెంటనే నిద్రలోకి జారుకుంటారు. కొందరికి ఎంత ప్రయత్నించినా ఒక పట్టాన నిద్ర పట్టదు. కొందరు చిన్న అలికిడికే మేల్కొంటే మరికొందరు పెద్ద చప్పుళ్లయినా గాఢంగా నిద్రపోతుంటారు. నిద్ర విషయంలో రకరకాల అంశాలు పాలు పంచుకుంటాయి. వీటిల్లో ఆహార అలవాట్లూ ఒకటి. పడుకునే ముందు కడుపు నిండా తినటం వంటివి నిద్రకు భంగం కలిగిస్తే.. అరటిపండు తింటే కమ్మటి నిద్రకు దోహదం చేస్తుంది. అలాంటి కొన్ని జాగ్రత్తలు ఇవిగో..

**సాయంత్రం వేళ కెఫీన్‌కు దూరం**

మగతను వదిలించుకోవటానికో, ఉత్సాహంగా ఉండటానికో చాలామంది కాఫీ, టీ తాగేస్తూనే ఉంటారు. కానీ, వీటిల్లోని కెఫీన్ నిద్ర మీద ప్రభావం చూపుతుందనే విషయం మీకు తెలుసా? అడినోసిన్ అనే రసాయనాన్ని అడ్డుకోవటం ద్వారా కెఫీన్ అప్రమత్తంగా ఉండేలా చూస్తుంది. అసలు విషయం ఏంటంటే పగటిపూట ఒంట్లో పేరుకుపోయే అడినోసిన్ రాత్రిపూట నిద్ర వచ్చేలా చేస్తుంది. కెఫీన్ దీన్ని అడ్డుకోవటం వల్ల రాత్రి నిద్ర పట్టటం కష్టమవుతుంది. కెఫీన్ ప్రభావం సుమారు ఆరు గంటల వరకూ ఉంటుంది. అంటే సాయంత్రం 5 గంటలకు కాఫీ, టీ తాగితే దాని ప్రభావం రాత్రి 11 గంటల వరకు ఉంటుందన్నమాట. ఇది రాత్రి నిద్ర తగ్గేలా చేస్తుంది. పడుకోవటానికి ఆరు గంటల ముందు 400 మి.గ్రా. కెఫీన్ తీసుకున్నవారిలో మొత్తంగా గంట నిద్ర తగ్గుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

కాబట్టి నిద్ర పట్టక సతమతమయ్యేవారు సాయంత్రం వేళల్లో కెఫీన్‌తో కూడిన టీ, కాఫీ, కూల్‌డ్రింకుల వంటివి తాగకపోవటం మంచిది.

**ట్రిప్టోఫాన్ వరం**

కంటి నిండా నిద్ర పట్టటానికి ట్రిప్టోఫాన్ బాగా ఉపయోగపడుతుంది. ఇదొక అమైనో ఆమ్లం. ఆహారం నుంచి లభించే ఇది మెదడులో సెరటోనిన్, మెలటోనిన్‌గా మారుతుంది. ఈ రసాయనాలు నిద్రలో కీలక పాత్ర పోషిస్తాయి. త్వరగా నిద్ర పట్టడానికే కాకుండా రాత్రంతా గాఢంగా నిద్రపోవటానికీ మెలటోనిన్ తోడ్పడుతుంది. మనకు ఆనందం, సంతోషం కలగటానికి దోహదం చేసే సెరటోనిన్ నిద్ర-మెలకువల తీరునూ నియంత్రిస్తుంది.

అరటిపండు, బాదం, జీడిపప్పు, పిస్తా, బార్లీ, దంపుడు బియ్యం, చియా గింజలు, పప్పులు, గుమ్మడి విత్తనాలు, సాల్మన్ చేపలు, టోఫు, అక్రోట్లు, పాలు, పెరుగు, గుడ్డు తెల్లసొన వంటి వాటి నుంచి ట్రిప్టోఫాన్ దండిగా లభిస్తుంది. అలాగని ఇవి వెంటనే నిద్ర ముంచుకొచ్చేలా చేస్తాయని కాదు. వీటిని ఆహారంలో ఒక భాగం చేసుకుంటే క్రమంగా మంచి ఫలితం కనిపిస్తుందన్న మాట.

**పండ్లు, కూరగాయల మేలు**

నిద్ర బాగా పట్టేలా చూసుకునే మార్గాల్లో ఒకటి పండ్లు, కూరగాయలు మరింత ఎక్కువగా తినటం. వీటిల్లో సెరటోనిన్, మెలటోనిన్‌తో పాటు మెగ్నీషియం, విటమిన్ బి6, ఫోలేట్ వంటి సూక్ష్మ పోషకాలూ దండిగా ఉంటాయి. ఇవన్నీ నిద్ర బాగా పట్టటానికి తోడ్పడేవే. వీటితో పీచు కూడా దండిగా లభిస్తుంది. అధిక పీచుతో కూడిన ఆహారం తీసుకునేవారు మరింత గాఢంగా నిద్ర పోతున్నట్టూ పరిశోధనలు చెబుతున్నాయి. బాగా శుద్ధి చేసిన పిండి పదార్థాలు, చక్కెరలు తీసుకున్న స్త్రీలు నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నట్టు వెల్లడైంది. అందువల్ల ఆహార ఉత్పత్తులు, తీపి పదార్థాలు, పానీయాలకు బదులు ఇలాంటి సహజ పదార్థాలు తీసుకోవటం మంచిది.

అరటిపండ్లు, చెర్రీ, అనాస, పాలకూర, టమోటాల్లో పీచు, సంక్లిష్ట పిండి పదార్థాలు, సెరటోనిన్, మెలటోనిన్, మెగ్నీషియం, విటమిన్ బి6 వంటివి దండిగా ఉంటాయి.

**నిద్రకు ముందు మద్యం వద్దు**

కొంతమంది రాత్రిపూట మద్యం తాగితే మంచి నిద్ర పడుతుందని భావిస్తుంటారు. కానీ, దీంతో ముంచుకొచ్చే మత్తు తాత్కాలికమే. మద్యం మొదట్లో మత్తును కలిగించినా ఆ తర్వాత నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. మధ్యలో మెలకువ వచ్చేలా చేస్తుంది. ఇలా గాఢ నిద్రకు భంగం కలిగిస్తుంది.

ఒకవేళ అంతగా అలవాటుంటే పడుకోవటానికి ముందు తాగకుండా చూసుకోవాలి. పడుకునే వేళకు శరీరంలోంచి దీని ప్రభావం తొలగిపోయేంత సమయం ఇవ్వాలి. మద్యంతో నిద్ర దెబ్బతింటున్నట్టు ఇప్పటికే గమనిస్తే మోతాదును తగ్గించుకోవటానికైనా ప్రయత్నించాలి. అంటే మద్యం అలవాటును మొత్తంగా మానెయ్యటం సాధ్యం కాకపోతే తాగే సమయం, మోతాదులనైనా మార్చుకోవటం మంచిదన్నమాట.

**కడుపు కాస్త ఖాళీగా..**

పడుకునే ముందు కడుపు నిండా తింటే నిద్రకు భంగం కలిగే అవకాశముంది. రాత్రిపూట జీర్ణక్రియ మందగిస్తుంది మరి. పడుకునేముందు ఎక్కువగా తింటే సరిగా జీర్ణం కాదు. తిన్న తర్వాత వెల్లకిలా పడుకోవటం మూలంగా ఛాతీలో మంట, గొంతులోకి ఆమ్లం ఎగదన్నుకు రావటం వంటి సమస్యలూ తలెత్తుతాయి. ఇవీ నిద్రకు ఆటంకం కలిగిస్తాయి.

కాబట్టి రాత్రిపూట కడుపు కాస్త ఖాళీగా ఉంచుకోవటం మంచిది. అలాగే తిన్న వెంటనే పడుకోకుండా చూసుకోవాలి. రెండు, మూడు గంటలైనా వ్యవధి ఇవ్వాలి. కాస్త అటూఇటూ తిరగాలి. వీలైనంత వరకూ రాత్రి 8 గంటలలోపు భోజనం చేస్తే మంచిది. తిన్నది కాస్త జీర్ణం అయ్యాక పడుకుంటే నిద్ర బాగా పడుతుంది.

# చీరలో తార సొగసు చూడతరమా!



కరణ్ జోహార్ %-%స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2%-% చిత్రంతో కథానాయికగా పరిచయమైంది తారా సుతారియా. అనన్య పాండేతో పాటు తారా సుతారియా డెబ్యూ నటిగా ఆరంగేట్రం చేసింది. అయితే నటవారసులతో పోలిస్తే ఔట్ సైడర్స్ కి అంతగా అవకాశాలు రావు అని తారా సుతారియా ఓ ఇంటర్వ్యూలో ఆవేదన వ్యక్తం చేయడం దుమారం రేపింది.ఇకపోతే తారా ఇటీవల సినిమాలతో కంటే, ప్రియుడు వీర్ పహారియాతో షికార్ల కారణంగా నిరంతరం మీడియా హెడ్ లైన్స్ లో నిలుస్తోంది. కొద్దిరోజులుగా ఈ జంట డేటింగ్ లో ఉన్నారని ప్రచారం సాగుతోంది. ఇటీవల రెగ్యులర్ గా పలు కార్యక్రమాలలో కలిసి కనిపించారు. మొన్నటికి మొన్న ముంబైలోని సెలబ్రిటీల అభిమాన రెస్టారెంట్ బాస్టియన్‌లో డిన్నర్ డేట్‌కు వెళ్లారు. ఇంతలోనే రెస్టారెంట్ నుండి ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. వీర్ - తారా జోడీ డీజే బీట్‌లకు డ్యాన్స్ చేస్తూ బోలెడంత సందడి చేసారు.పార్టీ నుంచి వీర్ పహరియా-తారా సుతారియా పార్టీ ఫోటోలు వైరల్ అయ్యాయి. తాజాగా మరోసారి ఈ జంట అత్యంత చనువుగా ఉన్న ఫోటోలు వైరల్‌గా షేర్ అయ్యాయి. కొన్ని రోజుల క్రితం వీర్ పహరియా తారా సుతారియాతో కలిసి ఒక ఫ్యాషన్ షోలో పాల్గొనడానికి ఢిల్లీకి వెళ్ళింది, అక్కడ తారా షోస్టాపర్‌గా నిలిచింది. ఈ జంట తెల్లటి దుస్తులలో కలిసి చాలా అందంగా కనిపించారు. ఈ ఫోటోగ్రాఫ్స్ లో వీర్ %-%వైట్ అండ్ వైట్ కుర్తా%-%లో ఇస్మార్ట్ గా కనిపించగా, కాంబినేషన్ వైట్ శారీలో తారా సుతారియా ఎంతో అందంగా కనిపించింది. ముఖ్యంగా తారా సుతారియా వీపందాన్ని ఎలివేట్ చేస్తూ ఫోటోషూట్ లో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ప్రస్తుతం ఈ జంట ఫోటోలు మరోసారి ఇంటర్నెట్ లో వైరల్ అవుతున్నాయి. చీరలో తార సొగసు చూడతరమా? అంటూ అభిమానులు మంత్రముగ్ధులవుతున్నారు.తారా-వీర్ జంట నిజంగా అందంగా ఉంది.. అద్భుతమైన జంట! అంటూ అభిమానులకు కితాబిచ్చేస్తున్నారు. అయితే వీర్ లేదా తారా ఇద్దరూ తమ సంబంధాన్ని అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. ప్రస్తుతం ఈ జంట ప్రేమాయణం కేవలం ఊహాగానాలు మాత్రమే. ఆ ఇద్దరూ ఎవరికి వారు తమ కెరీర్ పై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. తారా ప్రస్తుతం యష్ చిత్రం టాక్సిక్ లో కీలక పాత్రలో నటిస్తోంది.



రితికా నాయక్ సొగసైన గ్రీన్ ఎన్‌సెంబుల్‌లో మెరిసింది



ప్రణిత సుభాష్ గ్లామరస్ బ్లాక్ గౌనులో అబ్బురపరుస్తుంది

# నయా ట్రెండ్ ఫాలో అవుతున్న ప్రణీత.. ఎంత క్యూట్ గా ఉందో!

ఏ ఐ టెక్నాలజీ సరికొత్తగా తీసుకొచ్చిన మరో ట్రెండ్ నానో బనానా.. ఇప్పుడు ఎక్కడ చూసినా సరే సామాన్యులను మొదలుకొని సెలబ్రిటీల వరకు అటు రాజకీయ నేతలు కూడా ఈ ట్రెండ్ ను తెగ ఫాలో అయిపోతున్నారు. అలా జెమినీ ఏ ఐ ఓపెన్ చేసి ఇలా తమ ఫోటోలను 3డిగా మార్చేస్తూ ఆనందాన్ని పొందుతున్నారు..ఈ క్రమంలోనే మరో బ్యూటీ కూడా సరికొత్త ట్రెండ్ అయిన నానో బనానాను ఫాలో అవుతూ ఫోటోలను అభిమానులతో పంచుకుంది. ఆమె ఎవరో కాదు ప్రణీత సుభాష్.ఇద్దరు పిల్లలకు తల్లి అయినా సరే.. అందంలో ఏమాత్రం మార్పు రాకుండా ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఎలా అయితే తన అందంతో అందరినీ ఆకట్టుకుందో.. ఇప్పుడు కూడా ప్రేక్షకులను అలాగే అలరిస్తోంది బాపు బొమ్మ ప్రణీత సుభాష్.. చిన్న పిల్లలా.. క్యూట్ అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ఈమె.. తాజాగా సరికొత్త ట్రెండ్ అయిన ఏఐ నానో బనానాను ఉపయోగించి ఫోటోలను షేర్ చేసింది. అందులో చిన్న పిల్లలా.. పింక్ కలర్ మినీ ఫ్రాక్ ధరించి అందాలతో ఉక్కిరిబిక్కిరి చేసింది.బార్బీ బొమ్మను తలపించేలా తన అందాలతో ఆకట్టుకున్న ఈమె.. అదే ఫోటోకి నానో బనానా ఉపయోగించింది. ఇందులో ఈమె చాలా చక్కగా అందాలతో అబ్బురపరిచింది. మొత్తానికైతే ప్రణీత సుభాష్ క్యూట్ లుక్స్ అందరినీ ఆకట్టుకుంటున్నాయని చెప్పవచ్చు.ప్రణీత సుభాష్ కెరియర్ విషయానికి వస్తే.. కన్నడ, తెలుగు, తమిళ్ భాషల్లో నటిస్తూ తనకంటూ ఒక ఇమేజ్ అందుకున్న ఈమె 'ఏం పిల్లో ఏం పిల్లడో' అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఆ తర్వాత 'బావ' సినిమాలో నటించిన ఈమె.. అత్తారింటికి దారేది, పాండవులు పాండవులు తుమ్మెద వంటి చిత్రాలలో నటించి తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఉత్తమ నటి విభాగంలో కన్నడ నుంచి ఫిలింఫేర్ అవార్డును అందుకుంది.2018లో చివరిగా హలో గురు ప్రేమకోసమే అనే చిత్రంలో ప్రీతి పాత్రలో నటించి ఇండస్ట్రీకి దూరమైంది. 2021లో బెంగళూరుకి చెందిన వ్యాపారవేత్త నితిన్ రాజుతో 2021 మే 30న పెళ్లి చేసుకుంది. 2022 జూన్ 10న పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన ఈమె.. ఇటీవల పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది.. ప్రస్తుతం పిల్లల తో సమయాన్ని గడుపుతూనే మరొకవైపు ఇలా గ్లామర్ బ్యూటీగా ప్రేక్షకులను అలరిస్తోంది.ప్రణీత సుభాష్ బాల్యం, విద్యాభ్యాసం విషయానికి వస్తే.. 1992 అక్టోబర్ 17న బెంగళూరులో వైద్యుల కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి వైద్యులు, తల్లి స్త్రీ ప్రసూతి వైద్య నిపుణురాలు. వీరిద్దరూ బెంగళూరులో సొంతంగా హాస్పిటల్ కూడా నిర్వహిస్తున్నారు. వీరికి పుట్టిన ఏకైక కుమార్తె ఈ ముద్దుగుమ్మ. ఆర్యన్ ప్రెసిడెంట్ పాఠశాలలో స్కూల్ విద్యను పూర్తి చేసిన ఈమె.. బెంగళూరు విశ్వవిద్యాలయంలో డిగ్రీ కోర్సులో చేరింది. కానీ మోడలింగ్, వరుస సినిమాల కారణంగా చదువును మధ్యలోనే ఆపేసింది ప్రణీత.

